# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

బుధవారం

07.01.2026


# మరో వారం రోజుల్లో మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్!

## - రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 11 లేదా 20వ తేదీలోగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. రాష్ట్ర ఎన్నికల సంఘం జనవరి 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించగా, 10న తుది జాబితా వెలువడనుంది.




# ముల్కనూర్ లో ట్రాఫిక్ సమస్య బస్సులో ఆవరణంలో పలు ప్రమాదాలు

భీమదేరుపల్లి నీలగిరి వార్త న్యూస్ జనవరి 6):




హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ బస్టాండ్ కూడలిలో రోడ్లన్నీ ఇరుకుమాయమై ప్రతిరోజు వాహనాల రాకపో కలకు తీవ్ర అంత రాయం కలుగుతుందిఇటీవల రోడ్లు మరమ్మత్తులు జరగాక పోవడం వలన భాగంగా రోడ్లు వెడల్పు చేయడం కూడా పూర్తి కాకపోవడంఅంబేద్కర్ విగ్ర హం రోడ్డుపై ఉండడం వల్ల రాకపో గాలకు ఇబ్బంది కలుగుతున్నాయి దీంతో నిత్యం పలు రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయిఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఉన్నందు కారణంగా ఎలాంటి అంతరాయంట్రాఫిక్ సమస్యను తక్షణమేతీర్చాలని లేకుంటే కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు వచ్చేసే వేలాది వాహనాలు ప్రమాదాలకు గురై భక్తులకుఆసుపత్రులు పాలయ్యే పరిస్థితి నెలకొంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




# ముల్కనూర్ లో ట్రాఫిక్ సమస్య బస్టాండ్ ఆవరణంలో పలు ప్రమాదాలు

భీమదేరుపల్లి నీలగిరి వార్త న్యూస్ జనవరి 6):


హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ బస్టాండ్ కూడలిలో రోడ్లన్నీ ఇరుకుమాయమై ప్రతిరోజు వాహనాల రాకపో కలకు తీవ్ర అంతరాయం కలుగుతుందిఇటీవల రోడ్లు మరమ్మత్తులు జరగాక పోవడం వలన భాగంగా రోడ్లు వెడల్పు చేయడం కూడా పూర్తి కాకపోవడంఅంబేద్కర్ విగ్రహం రోడ్డుపై ఉండడం వల్ల రాకపోగాలకు ఇబ్బంది కలుగుతున్నాయి దీంతో నిత్యం పలు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయిఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు ఉన్నందు కారణంగా ఎలాంటి అంతరాయంట్రాఫిక్ సమస్యను తక్షణమేతీర్చాలని లేకుంటే కొత్తకొండ వీరభద్రస్వామి జాతరకు వచ్చేసే వేలాది వాహనాలుప్రమాదాలకు గురై భక్తులకుఆసుపత్రులు పాలయ్యే పరిస్థితి నెలకొంటుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.







## తెలంగాణలో మరోసారి జిల్లాల

# పునర్వ్యవస్థీకరణ మరికొంత కొత్తగా?

## - తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయానికి తెర?

## - రాష్ట్రంలో మరికొన్ని జిల్లాల సంఖ్య పెరిగే అవకాశం









చెన్నూరి అన్వేషి

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయానికి సిద్ధమైంది. గ్రేటర్ హైదరాబాద్ లో కీలక మార్పులు చేసిన ప్రభుత్వం జిల్లాల పైన ఫోకస్ చేసింది. కేసీఆర్ హయాంలో జిల్లాల సంఖ్య పెంచతూ నిర్ణయం చేసారు. ప్రస్తుతం ఉన్న 33 జిల్లాల తెలంగాణ పై ప్రభుత్వం సమీక్షిస్తోంది. జిల్లాల ఏర్పాటు పైన వచ్చిన ఫిర్యాదులు పాలనా సౌలభ్యం పరిశీలించి జిల్లాలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోవాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికల తరువాత ఈ మేరకు కసరత్తు చేసేందుకు సమాయత్తం అవుతున్నట్లు తెలుస్తోంది.తెలంగాణలో జిల్లాల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. జిల్లాల నుంచి వస్తున్న డిమాండ్ల మేరకు ప్రస్తుత జిల్లాల పునర్విభజన తీరు,స్థానిక పరిస్థితులు,పాలనా సౌలభ్యం, వంటి అంశాల ను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం కొత్త జిల్లాల పైన కసరత్తు చేయాలని భావిస్తోంది. కొత్తగా 5జిల్లాలు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. పది జిల్లాలుగా ఉన్న తెలంగాణను 33 జిల్లాలు గా కేసీఆర్ మార్చే క్రమంలో కొన్ని అభ్యంతరాలు అదే సమయంలో భారీ స్థాయిలో వినతులు వచ్చాయి. అందులో కొంత వరకే పరిష్కారం అయ్యాయి. ఐతే, జిల్లాల పుర్విభజన మరోసారి చేయటం అవసరమని ప్రభుత్వం భావిస్తోంది. ఆదిలాబాద్ తో సహా తమ ప్రాంతాలను అశాస్త్రీ యంగా



విభజించారని మహబూబ్ నగర్, నల్లగొండ,ఖమ్మం ఉమ్మడి జిల్లాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# బీఆర్ఎస్ లో బిగ్ ట్విస్ట్!కాంగ్రెస్?లోకి కవిత?

- కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- భవిష్యత్?లో కవిత కాంగ్రెస్ గూటికి చేరుతున్నట్లు ఊహాగానాలకు ఊతం
- నాకు మంత్రి పదవి ఇవ్వకపోతే
- పార్టీకే నష్టం మల్ రెడ్డి రంగారెడ్డి

చెన్నూరి అన్వేషి

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణ రాజకీయాల్లో కవిత పేరు హాట్ టాపిక్?గా మారింది. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీపదవికి రాజీనామా చేసిన ఆమె తన ఫ్యూచర్ పొలిటికల్_ రీర్ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించారు. దీంతో కవిత తీసుకోబోయే రాజకీయ నిర్ణయంపై పెద్ద ఎత్తున చర్చ జరుగు తున్నది. భవిష్యత్?లో కవిత కాంగ్రెస్ గూటికి చేరబోతున్నారని ఊహాగానాలు సైతం వినిపిస్తున్నాయి. ఇటువంటి తరుణ ంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్?రెడ్డి రంగా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కవిత కాంగ్రెస్?లో చేరినా ఆశ్చర్యపోనక్కర్లే దన్నారు. మంగళవారం మీడియాతో చిట్?చాట్ నిర్వహించిన మల్‌రెడ్డి రంగా రెడ్డి ఈ సందర్భంగా సంచలన కామెంట్స్ చేశారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి మా పార్టీలోకి వస్తారని అనుకున్నా మా వచ్చారు కదా? ఇప్పుడు కవిత కూడా కాంగ్రెస్?లో చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదని వ్యాఖ్యానించారు. త్వరలో కవిత సొంత పార్టీ ప్రారంభించబోతున్నారనే ప్రచారం వేళ మల్?రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయాంగా ఆసక్తిని రేపుతున్నాయి.

### నాకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం



మంత్రి పదవి ఆశిస్తున్న మల్?రెడ్డి రంగా రెడ్డి ఈ అంశంపై కూడా స్పందించారు. నాకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం అన్నారు. నిరాకరిస్తే నాకేం నష్టం లేదు. ఈ విషయంలో పార్టీ పెద్దలు ఆలో చించాలన్నారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంత వరకు మంత్రి పదవి ఇవ్వలేదన్నారు. ఇక రంగారెడ్డి జిల్లా పేరు మార్పు అనేది ఊహాగానమేనని రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చు. కానీ జిల్లా స్వరూ పం మారొద్దన్నారు. ఫ్యూచర్ సిటీ పరిస రాల్లో రియల్ భూమ్ పెరిగింది. భూముల రేట్లు పెరుగుతున్నాయని భూములు ఎవ రూ అమ్మడం లేదు. ఫార్మాసిటిపై పోరా టం చేసినందుకే గతంలో నన్ను కేసీఆర్ ఓడగొట్టారని కానీ ఫార్మాసిటి వచ్చి ఉంటే 50 కిలో మీటర్ల మేర కాలుష్యం అయ్యే దని మల్ రెడ్డి మరికొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# చిన్నచిన్న గొడవలు వస్తుంటే సర్దుకు పోవాలి

- చెల్లెలు కవిత వ్యాఖ్యలపై కేటీఆర్ పరోక్ష స్పందన
- అలుగుడు, గులుగుడు ఉంటూనే ఉంటయి సర్దుకుపోవాలి.
- లేదంటే కాంగ్రెస్ నేతలకు సందు దొరుకుద్ది
- ఎనకటి రోజులు తెస్తామని చెప్పి
- అదే రాబందు కాలం తెచ్చిండు
- రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలిపినందుకా?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

శాసనమండలిలో బీఆర్ఎస్ పదేళ్ల పాల నపై కల్వకుంట్ల కవిత కీలక ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాజాగా కవిత వ్యాఖ్యలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరోక్షంగా స్పందించారు. మంగళ వారం జనగామలో కేటీఆర్ పర్యటించారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఏ కుటు ంబంలో అయినా గొడవలు ఉండటం సహజం. ఇప్పుడు పరిస్థితుల్లో అయితే సర్వ సాధారణం. గొడవలు జరిగినప్పుడు అలుగుడు, గులుగుడు ఉంటాయి సర్దుకు పోవాలి. లేదంటే కాంగ్రెస్ నేతలకు సందు దొరుకుద్ది అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

### ఎనకటి రోజులు తెస్తామని చెప్పి అదే రాబందు కాలం తెచ్చిండు

అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.ఈ ముఖ్యమంత్రికి ఏం తెల్వదు. మూటలు మోసుడు తప్ప ఏం తెల్వదు. నీళ్ల గురించి, ప్రాజెక్టుల గురించి కేసీఆర్‌కే పాఠాలు చెబుతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయిపోయింది. ప్రజలను నిండా ముంచాడు. రైతుల పరిస్థితులు అగమ్య గోచరంగా తయారయ్యాయి. యూరియా కోసం చలిలో ఎదురు చూస్తున్నారు. ఎన కటి రోజులు తెస్తామని రేవంత్ రెడ్డి చెప్పా రు, అదే రాబందు కాలం రేవంత్ రెడ్డి తెచ్చి చూపించాడు. గ్రామాల్లో రేవంత్ రెడ్డి





ని నోటికొచ్చినట్లు తిడుతున్నారు. వీటిని డైవర్ట్ చేసేందుకు తిరిగి కేసీఆర్‌ను తిడుతున్నారు.

### రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపినందుకా?

ఇంటింటికీ నీళ్లు ఇచ్చినందుకు, ఆసరా పెన్షన్లు పెంచి ఇచ్చినందుకు, రైతుబంధు ఇచ్చినందుకు, రైతుబీమా ఇచ్చినందుకు, సాగునీటి ప్రాజెక్టులు కట్టి దేశంలోనే పంటల ఉత్పత్తిలో అగ్రస్థానంలో నిలిపినం దుకు, తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు కేసీఆర్‌ని అలా అంటున్నాడా అనేది తెలియడం లేదు. ఆడబిడ్డలకు బతుకమ్మ చీర పెట్టే ముఖం లేని రేవంత్ రెడ్డి, ఆడబిడ్డలకు నెలకు 2500 ఇవ్వలేని రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తా అంటున్నాడు. ఇప్పటికైనా కాంగ్రెస్ మోసాలను పసిగట్టండి అని ప్రజలను కేటీఆర్ కోరారు.

# నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలకు జనని మహిళా సమైక్య ఎంపిక

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన జనని మహిళా సమైక్య గ్రూప్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్న ముగ్గుల పోటీలకు ఎంపికైంది గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సమైక్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్న ఈ గ్రూప్‌కు మరో గొప్ప అవకాశం దక్కింది మండల స్థాయిలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో జనని మహిళా సమైక్య సభ్యులు సంప్రదాయ విలువలను ప్రతిబింబించే ఆకర్షణీయ ముగ్గులు వేసి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు. తెలుగు సంస్కృతి, వ్యవసాయం, మహిళా సాధికారత, గ్రామీణ జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా రూపొందించిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి మహిళల ఐక్యత, క్రమశిక్షణ, సమన్వయంతో కూడిన పని తీరు ఈ గ్రూప్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది దీంతో జనని మహిళా సమైక్య గ్రూప్‌ను నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలకు అధికారికంగా సిఫారసు చేశారు ఈ సందర్భంగా జనని మహిళా వివో మహమ్మద్ అమీనా మాట్లాడుతూ తమకు లభించిన ఈ అవకాశం మహిళల ప్రతిభకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నామని, నియోజకవర్గ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్ రావు ఎంపీడీవో విజయ్ కుమార్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకేనే సంతాజి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ మాజీ అధ్యక్షులు హింగే శ్రీకాంత్ ఇంగే హేమలత బుసారి లావణ్య నాంపల్లి శైలజ రాణి తదితర మహిళా సంఘాల ప్రతినిధులు మహిళలు పాల్గొన్నారు.





# శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ కమిషనర్ రేట్ సెంట్రల్ డిసిపి కవిత

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి జనవరి 6)**

ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం శ్రీ కొత్తకొండ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి బ్రహ్మోత్సవాలు భాగంగా మంగళవారం రోజున కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డిసిపి కవిత జాతర బ్రహ్మోత్సవాల భాగంగా స్వయంగా సందర్శించారు ఆమె పోలీస్ శాఖ సిబ్బందితో మాట్లాడుతూ శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి బ్రహ్మోత్సవాలులో జరిగే జాతర ఉత్సవాలలో యాత్రికులకు ఇలాంటి ఇబ్బందులు కలుగకుండా పగిడి బందిగ పోలీసులు బందోబస్తు నిర్వహించాలని మరియు భక్తుల యొక్క క్యూ లైన్లు సాధారణ దర్శనం స్పెషల్ అభిషేక దర్శనము విఐపి దర్శనం విధానాల గురించి నేరుగా ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్లతో చుట్టూ తిరుగుతూ దేవాలయ ప్రాంగణాన్ని పరిశీలించారు అనంతరం శ్రీ వీరభద్ర స్వామి సమేత భద్రకాళి దేవి అమ్మవాళ్లను దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో కాజిపేట్ ఎ సి పి ప్రశాంత్ రెడ్డి ఎలక తుర్తి సీఐ పులి రమేష్ ముల్కనూర్ ఎస్సై ఎం రాజ్ ఎ. ఎస్సై రాజు రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది దేవస్థాన ఈవో కిషన్ రావు ఆలయ ముఖ్య అర్చకుడు మొగిలిపాలెం రాంబాబు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.




# చలికాలంలో ఎముకలు, కీళ్ల నొప్పులు ఎక్కువ జాగ్రత్తలు పాటించాలి

- ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉపేందర్ సాతెల్లి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 6 :**

చలికాలంలో చాలా మందిలో ఎముకలు, కీళ్ల నొప్పులు ఎక్కువగా బదిస్తాయని ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ ఉపేందర్ సాతెల్లి ఎంబీబీఎస్ ఓఎస్ఎం, ఎంఎస్ ఆర్థో గాంధీ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా మోకాళ్ళు, నడుము, మెడ, భుజాల నొప్పులు వృద్ధులతో పాటు యువతలో కూడా పెరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. చలికాలంలో ఉష్ణోగ్రతలు తగ్గడం వల్ల కీళ్లలో రక్త ప్రసరణ తగ్గి, కండరాలు గట్టిపడతాయని, దీని కారణంగా నొప్పులు ఎక్కువగా కనిపిస్తాయని డాక్టర్ ఉపేందర్ వివరించారు. ఆర్థరైటిస్, స్లిప్ డిస్క్, సయాటికా, వెన్నెముక సమస్యలు ఉన్నవారిలో ఈ కాలంలో ఇబ్బందులు మరింత పెరుగుతాయని చెప్పారు. చలికాలంలో ఎదురయ్యే ప్రధాన సమస్యలుమోకాళ్ల కీళ్ల నొప్పులువెన్ను నొప్పి, నడుము నొప్పిమెడ నొప్పి, భుజాల గట్టిపడటంఉదయం లేవగానే కీళ్ల గట్టితనంఆస్టియోఆర్థరైటిస్ సమస్యలు తీవ్రం కావడంనొప్పుల నుంచి ఉపశమనానికి సూచనలుచలికాలంలో ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఉదయం లేవగానే తేలికపాటి వ్యాయామాలు చేయాలిచలికి తగినట్టుగా శరీరాన్ని కప్పుకొని ఉంచాలివేడి నీటితో స్నానం చేయడం మేలుకాల్షియం, విటమిన్ డి ఉన్న ఆహారం తీసుకోవాలి ఎక్కువ సేపు ఒకే భంగిమలో కూర్చోవడం మానుకోవాలినొప్పులు ఎక్కువైతే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి చలికాలంలో స్వీయ వైద్యం ప్రమాదకరమని, నొప్పుల పేరుతో ఇష్టానుసారంగా మందులు వాడటం వల్ల సమస్య మరింత తీవ్రం అయ్యే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. సమయానికి వైద్య సలహా తీసుకుంటే ఎముకల, కీళ్ల సమస్యలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు.



# ముగ్గుల పోటీలో రాజకీయ వివక్ష ఆరోపణలు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి :**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో నిర్వహించినటువంటి ముగ్గుల పోటీలో రాజకీయ వివక్ష చోటుచేసుకుందని మహిళా సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు ఎల్కతుర్తి గ్రామానికి చెందిన నాలుగు వీవో గ్రూపుల నుంచి సుమారు 20 మంది మహిళలు పోటీలో పాల్గొనగా ఎల్కతుర్తి గ్రామం నుంచి ఒక్కరికీ కూడా హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి ముగ్గుల పోటీలో పాల్గొనే అవకాశం కల్పించలేదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు తమ ప్రతిభను సంబంధిత అధికారులు గుర్తించలేదని న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించాల్సిన ప్రభుత్వ అధికారులు కూడా నిర్లక్ష్యం చేశారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు మహిళల విషయంలో రాజకీయ కోణంలో కాకుండా ప్రతిభను ఆధారంగా చేసుకుని అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఇకనైనా ఇటువంటి వివక్ష పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను హెచ్చరించారు.









# ప్రజా పాలనలోబి ప్రజా బాట

- క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల
- పరిష్కారం కొరకు అధికారులు గ్రామాల్లో పర్యటనభీమ

**దేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి జనవరి6)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ నాలుగో వార్డు నరహరి తండాలో మంగళవారం రోజున విద్యుత్ సమస్యల పరిష్కరించుకోవడానికి మరియు

**నూతన విధ్యుత్ మీటర్లు ,**

**విద్యుత్ స్తంభాలు , ట్రాన్స్ ఫార్మర్స్ ,**

విద్యుత్ సమస్యలు ఏదిఉన్న సమస్యలను అధికారులకు పరిష్కరించుకోవాలని తెలిపారుఈ కార్యక్రమంలో ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి ాాణ రాజేశ్వరరావు గారు ,ాాజు. లక్ష్మణ్ నాయక్ లైన్మెన్ విజయ్ ,4వ వార్డ్ సభ్యులు సుంచు చంద్రమౌళి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ విద్యుత్ సిబ్బంది ,నరహరి తండలి ప్రజలు పాల్గోన్నారు.




# ఘనంగా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ జన్మదిన వేడుకలు మంగళ వారం రోజు మసీద్ బండ, కొండాపూర్ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.నియోజకవర్గ పలు డివిజన్ల నుండి అభిమానులు, పార్టీ నేతలు పెద్ద ఎత్తున వచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ పారిశుద్ధ్య కార్మికులకు, పేదవారికి చీరల పంపిణీ చేస్తూ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. జన్మదిన వేడుకలలో నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, రవీందర్ రావు, బుచ్చిరెడ్డి, వసంత్ యాదవ్, నరసింహ యాదవ్, అనంతరెడ్డి, సోందాస్, రాధాకృష్ణ యాదవ్, ఎల్లేష్, నర్సింగ్ యాదవ్ ,నరసింహ చారి, వెంకటస్వామి రెడ్డి, ఆంజనేయులు సాగర్, దేశాల్, సీతారామరాజు, ఓబుల్ రెడ్డి, మహిళా నాయకులు పద్మ ,కవిత, విజయలక్ష్మి ,స్రవంతి సరితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చంద్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో అమెరికన్ ఇండియా ఫౌండేషన్ ఐస్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ వర్క్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చంద్రంపేటలో అమె రికన్ ఇండియా ఫౌండేషన్ ఐస్కిల్ బ్రిడ్జ్ ప్రాజెక్ట్ వారు మరియు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రాజన్న సిరిసిల్ల సంయుక్తంగా విద్యార్థిని విద్యార్థులకు లింగ వివక్షత మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లింగ వివక్షత, గుడ్ టచ్ అండ్ బాడ్ టచ్ మరియు లింగ సమానత్వం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కైరీ పద్మ, ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ మహేందర్ కోఆర్డినేటర్లు మమత, అర్చన, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం నుండి జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.






# హన్మంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన దుండిగల్ వీరహనుమాన్ నగర్ 60 గజాల ప్లాట్ ఓనర్స్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

దుండిగల్ వీరహనుమాన్ నగర్ 60 గజాల ప్లాట్ ఓనర్స్ నూతన సంవత్సర సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, నాయకులు, మైనారిటీ నాయకులు కూడా శుభాకాంక్షలు తెలియ జేశారు .అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు. ఈ కార్యాక్రమం లో కట్టా మహాలక్ష్మి, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



# దేవుని పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సుందర్:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవుని పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు స్వయంపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులే టీచర్లుగా మారి పాఠాలు బోధించారు పాఠశాల హెడ్మాస్టర్ గా సాయి చరణ్, వ్యాయామ ఉపాధ్యాయులుగా టీ. నాని, చినబాబు, ఉపాధ్యాయులుగా మేఘన మహాలక్ష్మి,మీనాక్షి, హన్సిక, నవ్యశ్రీ, జాన్ పాల్ ,సంజయ్, అక్షిత్,వర్ష, తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. బోధనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థి ఉపాధ్యాయులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు చిందం సాయిలు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జంగం శ్రీశైలం సునీల్ రాజు అశోక్ లక్ష్మణ్ నీలిమ దత్త శ్రీ సుష్మ నవీన తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన మోమిన్‌పేట్ పిఎస్

## - సైబర్ వారియర్ ను అభినంధించిన

## - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సైబర్ నేరాల నియంత్రణలో మరియు బాధితులకు సత్వర న్యాయం అందించడంలో విశేష ప్రతిభ కనబరిచిన మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ సైబర్ వారియర్ (కానిస్టేబుల్) ఎం.డి. జావిద్ పాషా కు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించింది. హైదరాబాద్‌లోని స్టేట్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి, ఐపిఎస్ సైబర్ సెక్యూరిటీ అడిషనల్ డీజీ శ్రీమతి షికా గోయల్, ఐపీఎస్ చేతుల మీదుగా జావిద్ పాషా ప్రశంసా పత్రం నగదు బహుమతిని అందుకున్నారు. సై బ ర్ మోసాలకు గురైన బాధితుల నగదును రికవరీ చేయడంలో కేసుల ఛేదనలో పోలీస్ అధికారులకు సమన్వయం తో, ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ, చురుగ్గా వ్యవహరించిన జావిద్ పాషా ను వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పోలీసుల కృషికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల ఎస్పీ హర్షం వ్యక్తం చేస్తూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేర రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# 'ఉత్తమ సేవా పతకాలు' పొందిన పోలీస్ అధికారులను అభినందించిన

## - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శాంతిభద్రతల పరిరక్షణలో విధి నిర్వహణలో అసాధారణ ప్రతిభ కనబరిచిన వికారాబాద్ జిల్లాకు చెందిన ఐదుగురు పోలీస్ అధికారులను ప్రభుత్వం 'ఉత్తమ సేవా పతకాల' తో గౌరవించింది. నూతన సంవత్సర పురస్కారాలలో భాగంగా ప్రకటించిన ఈ పతకాలను అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. పతకాలు సాధించిన వారు: 1.ఎ. శ్రావణ కుమార్ (డీఎస్బీ, ఏఎస్సై), 2.కె. మోహన్ రాజ్ (ఏఆర్ఎస్సై), 3.జి. ప్రకాశ్ (ఏఆర్ఎస్సై), 4.పి. సంజీవయ్య (ఏఆర్ఎస్సై), 5.ఎస్. విఠలయ్య (హెడ్ కానిస్టేబుల్).ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. "పోలీసు అధికారులు తమ విధి నిర్వహణలో చూపే అంకితభావానికి ఈ పతకాలు గుర్తింపు. ఇది మిగిలిన సిబ్బందికి కూడా స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజలకు సేవలందించాలి" అని జిల్లా ఎస్పీ తెలియజేడమ్ జరిగింది.



A. SHRAVAN KUMAR, ASI OF POLICE DSB VIKARABAD



P.SANJEEVAIAH, ARSI-1292, DAR HQRS, VIKARABAD



G.PRAKASH, ARSI-2286 DAR HORS, VIKARABAD



K.MOHAN RAJ, ARSI DAR HORS, VIKARABAD



S.VITTALAIAH, ARHC-3373, DAR HQRS, VIKARABAD

# ఈనెల 8న హయత్ నగర్ లో ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ 59వ నూతన శాఖ ప్రారంభం

**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 6) :**

ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ 59వ నూతన శాఖను హయత్ నగర్ లో ఈనెల 8న ఉదయ 10 గంటలకు పూర్వ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే మనం ఆంజనేయులు ప్రారంభిస్తారని ప్రస్తుత చైర్మెన్ జె వి సత్యనారాయణ మూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార రంగంలో ది విశాఖ కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ దక్షణ దేశంలోనే నెంబర్ 2 స్థానంలో ఉందని మ సంస్థను 110 సంవత్సరాల క్రితం స్థాపించామని.. 8500 కోట్ల టర్నోవర్ కలిగి ఉందని 1,20,000 షేర్ హోల్డర్స్ తో దిగ్విజయంగా నడుపుతున్నామని తెలిపారు మరియు మా బ్యాంక్ కేవలం డిపాజిట్ల మీదనే కాక పేద, మధ్య తరగతి వారికీ అందుబాటులో ఉండి వారికి లోన్ ఇవ్వడం మీద ప్రత్యేక ద్రుష్టి పెడతామని తెలిపారు గోల్డ్ లోన్ లు, యమ్ ఎస్ ఈ లోన్ లు ,లాకర్ సదుపాయాలు కలవని తెలిపారు. వినియోదారుడికి 24 గంటలు సేవలు అందించడమే మా బ్యాంక్ ప్రధాన ఉదేశ్యం అని తెలిపారు. రాబోయే రోజులలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని శాఖలు ప్రారంభిస్తామని అన్నారు ఈ కార్యక్రమములో డైరెక్టర్లు జొన్నలగడ్డ ప్రసాద్ ,చిన్న కోటేశ్వర్ రావు , పెద్ది ప్రసాద్ ,అవని ప్రసాద్ వెంకట దుర్గ మరియు బ్యాంక్ సిబంది పాల్గొన్నారు.




# తాండూరు పట్టణ ఓటర్ల జాబితాలో తీవ్ర వ్యత్యాసాలు

## - గందరగోళంగా ఓటర్ల విభజన

## - తక్షణ విచారణ కోరుతున్నాం.

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు,జనవరి 6 నీలగిరి వార్త :**

ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, తప్పుగా నమోదు అయిన ఓటర్ల పేర్లను తొలగించి, గత మున్సిపల్ ఎన్నికల వార్డు మ్యాపింగ్ ప్రకారం సరిచేసి ఓటర్ల జాబితాను రూపొందించాలని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ తాండూరు పట్టణంలో తాజాగా విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నట్లు రోహిత్ రెడ్డి తెలిపారు. వార్డుల వారిగా జరిగిన ఓటర్ల విభజన కూడా చాలా గందరగోళంగా ఉందన్నారు.20192020 మున్సిపల్ ఎన్నికల సమయంలో తాం దూరు పట్టణంలో మొత్తం ఓటర్ల సంఖ్య 64,090గా ఉండగా, 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటికి ఈ సంఖ్య 66,304కు పెరిగిందన్నారు. అంటే నాలుగేళ్ల వ్యవధిలో కేవలం 2,214 ఓటర్ల మాత్రమే పెరుగుదల నమోదు కాగా తాజాగా 2026 సంవత్సరానికి విడుదలైన ఓటర్ల జాబితాలో మొత్తం ఓటర్ల సంఖ్య 77,110 అంటే 2023 తర్వాతి కాలంలోనే 10,806 ఓటర్లు అదనంగా నమోదైనట్లు అవుతోందని ఆయన పేర్కొన్నారు.కొత్తగా 18 ఏళ్లు నిండిన ఓటర్లు, సహజ జనాభా పెరుగుదల కారణంగా కొంతమేర పెరుగుదల సహజమే అయినప్పటికీ, ఈ స్థాయిలో ఒకేసారి ఓటర్ల సంఖ్య పెరగడం అనుమానాలకు తావిస్తోందన్నారు.ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి, అర్హతలేని మరియు తప్పుగా నమోదు అయిన ఓటర్ల పేర్లను తొలగించి, గత మున్సిపల్ ఎన్నికల వార్డు మ్యాపింగ్ ప్రకారం సరిచేసి ఓటర్ల జాబితాను రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సాయిపూర్ నర్సింలు, శ్రీనివాస్ చారి, నరేందర్ గౌడ్, సలీం, రవీందర్, బషారత్ అలీ, యూనిస్, అంజద్ ఖాన్, జావేద్, నరసింహ, అస్ఫక్ తదితరులు ఉన్నారు.



# వెనుజులాపై అమెరికా దాడిని ఖండించండి అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించండి

## - సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్.

**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

వెనిజులా పై అమెరికా నిర్బంధాన్ని ఖండిస్తూ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఈరోజు ఉదయం 9 గంటలకు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి శుభం హోటల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు ఈ దేవదానం కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూవెనిజులా దేశ సార్వభౌమాధికారాన్ని కాలరాస్తూ ఆ దేశ అధ్యక్షుడైన మధురో మరియు ఆయన భార్య ను అమెరికా బలగాలు నిర్బందించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచవ్యాప్తంగా వెనుజులకు మద్దతుగా పెద్ద ఎత్తున సంఘీభావం తెలియజేస్తున్నారని ఒక స్వతంత్ర దేశ నేతను నిర్బంధించే దమ్ము తమకే ఉందన్న అహంకారాన్ని అమెరికా వెల్లడించిందని వెనిజులాలోని చమురు నిక్షేపాలను దోచుకోవడమే ట్రంప్ అమెరికా అసలు లక్ష్యం భారత్ నన్ను సంతోష పెట్టకపోతే భారత్‌పై మళ్ళీ టారిఫ్‌లు విధిస్తామని బెదిరింపులకు దిగడం అమెరికా దిగజారుడుతనానికినిదర్శనమని. వెనిజులా అధ్యక్షుడు మధురో ఆయన భార్యను వెంటనే విడుదల చేయాలని వెనుజులా నుండి అమెరికా సైన్యాన్ని వెనక్కు పిలవాలని లేనిపక్షంలో అమెరికా తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి వెంకన్న. కే శీను తిమ్మప్ప. మధు. గోపి మల్లారెడ్డి. యాదవరెడ్డి వీరేష్. తదితరులు పాల్గొన్నారు .




# భిక్షపతి యాదవ్ జన్మదిన సందర్భంగా గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**మియాపూర్ నీలగిరి వార్త:**

శేరిలింగంపల్లి మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ జన్మదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ లోని అనాథ్రమం లో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి బిక్షపతి యాదవ్ చేసిన సేవలు మరువలేనివి, అలాంటి గొప్ప వ్యక్తి పుట్టిన రోజు సందర్భంగా మా వంతు సాయంగా ఈ అన్నదానం చేయడం ఆదర్శంగా భావిస్తున్నట్లు అయన తెలిపాడు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయన నిండు నూరేళ్ళు ఉండాలని భగవంతుణ్ణి కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు మసీద్ బండలోని బిజెపి కార్యాలయం లో కాంటెస్టేడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ తో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు, జాజేరావు శ్రీను,కొంచె శివరాజ్ ముదిరాజ్, రాము, శేఖర్, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.




# నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

హఫీజ్పేట్ డివిజన్ లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ ప్రమాణాలతో నేచురల్ ఐస్ క్రీమ్ ఫ్యాక్టరీ వినాయక నగర్ లో ప్రారంభోత్సవానికి వై రవీంద్ర కుమార్ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మొవ్వ సత్యనారాయణ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ లయన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ , లీల ప్రసాద్ లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, మియాపూర్ డివిజన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు భాష, రవి, సురేందర్, రాంబాబు, మూర్తి, శేఖర్ నాయుడు, వెంకట్రావు, ఎం ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, నరేష్ (నాని), పవన్, అభిజిత్, రాము తదితరులు పాల్గొన్నారు.



# పుప్పాల భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

## - ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు ఈ రోజు జి హెచ్ ఎం సి సూరారం డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నియోజకవర్గ సంఘం అధ్యక్షులు గడేల వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, అలాగే నూతన కమ్యూనిటీ హాల్ నిర్మాణ అంశంపై విస్తృతంగా చర్చించామని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా సంఘ సభ్యులకు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు శాశ్వత వేదిక లభిస్తుందని పేర్కొన్నారు.పుప్పాల భాస్కర్ మాట్లాడుతూ, ప్రజా సంఘాల అభివృద్ధికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని, కమ్యూనిటీ హాల్ నిర్మాణ అంశాన్ని గౌరవ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన అన్ని విధాలుగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సంఘం చీఫ్ సెక్రటరీ వి.ఎస్.ఆర్. వెంకట్ నాయి,మాజీ అధ్యక్షులు ఏ. రేనయ్య నాయి, మాజీ ప్రధాన కార్యదర్శి కే. పరమేష్ నాయి, చైర్మన్ గడ్డం రవీందర్ నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ నాయి,ఉపాధ్యక్షులు నరేష్ నాయి,సలహాదారులు బిక్షపతి నాయి,కోశాధికారి సతీష్ నాయి,యూత్ ప్రెసిడెంట్ రమేష్ నాయి,షాపూర్ నగర్ అధ్యక్షులు బండారి తిరుపతి దాసు నాయి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయి తో పాటు ఇతర సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# శ్రీనిధి స్కూల్ ఆఫ్‌ఎక్స లెన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి బంగారు పతకాలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

కొండాపూర్ శ్రీ రామ్ నగర్ బ్రాంచి కి చెందిన శ్రీనిధి స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పాఠశాలలో జరిగిన ఎస్.ఓ.ఎఫ్ ఐ.ఈ.ఓ పరీక్షలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అందులో భాగంగా వారు బంగారు పతకాలను పొందారు. దీక్షిత కొమెరా, అద్వైత్ శ్రీయాన్ పప్పు, స్కంద భార్గవ్ చాటకొండ, వాణిశ్రీ నంద, అనిక చౌరాసియా, సి.హెచ్. ఆయాన్ష్, తేజల్ గుజ్జారి, సాన్వి శ్వేతాబ్, సాయి సాత్విక్ దంగేటి, వైష్ణవి గ్రంధి, చేతన్ ప్రజ్వల్, శ్రీరామ్ రెడ్డి గోలి, ఈ విద్యార్థులు బంగారు పథకాలు పొందినందుకు పాఠశాల యాజమాన్యం పాఠశాల ప్రిన్సిపల్ సుధా విద్యార్థిని, విద్యార్థులు మెరిట్ లో సాధించిన బంగారు పతకాల పట్ల హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఇలాగే ఇంకా అందరూ విద్యార్థిని, విద్యార్థులు బాగా చదివి వారి ప్రతిభను చాటాలని వారిని వెన్ను తట్టి ప్రోత్సహించారు.



# గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల ఆహ్వానం

- 2026 - 27 విద్యా సంవత్సరానికి గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదల
- జనవరి 21 లోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి
- పరీక్ష రుసుము 100
- మూసి బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వంటెపాక.సుధాకర్

**నకిరేకల్ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతుల(బి. సి ) జనరల్ గురుకుల విద్యాసంస్థల్లో 2026 బి27 విద్యా సంవత్సరానికి ప్రవేశ పరీక్ష ప్రక్రియకు జనవరి 21 2026 సాయంత్రం ఐదు గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలి అని మూసి బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వంటెపాక సుధాకర్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారిని ఆర్ సి ఓఈ.స్వప్న ఆదేశాల మేరకు నకిరేకల్ నియోజకవర్గ పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులకు ఇదొక సువర్ణ అవకాశమని 5వ తరగతిలో ప్రవేశాలతో పాటు 6,7,8 మరియు 9 వ తరగతులలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి అవకాశం ఉందని, గురుకుల విద్యాలయాల్లో విద్యా నైపుణ్యాలతో పాటు ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన, ఉచిత వసతి,పౌష్టిక ఆహారం క్రీడలు తదితర అంశాలలో నైపుణ్యం కల్పిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తులు మీ దగ్గరలోని మీసేవ కేంద్రాల్లో గాని లేదా ప్రభుత్వ అధికారిక వెబ్ సైట్లో గాని దరఖాస్తు చేసుకోవాలని ప్రవేశ పరీక్ష తేదీ 22 ఫిబ్రవరి 2026 ఆదివారం రోజున ఉదయం 11 గంటల నుండి 1 గంట వరకు నిర్వహించబడుతుందని తెలిపారు.



# జి రామ్ జి పథకాన్ని సవరించాలి

## - టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

**నీలగిరి వార్తహుజూర్ నగర్**

అమెరికా,వెనిజులా మధ్య చోటుచేసు కుంటున్న తాజా పరిణామాలు అంత ర్జాతీయ నేరానికి సమానమని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తీవ్రంగా విమర్శించారు.సూర్యా పేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని మల్లన్న నగర్లో ఉపాధి హామీ కార్మి కులతో మంగళవారం నిర్వహించిన సమా వేశంలో శీతల రోషపతి మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వెని జులా అధ్యక్షుడు నికోలస్ మద్దురో,ఆయన భార్య సిరియా యానూను బంధించి అరెస్ట్ చేయడానికి ప్రయత్నించడం ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని అన్నారు. వెనిజులా లోని భారీ చమురు నిల్వలను స్వాధీనం చేసుకునే ఉద్దేశంతోనే అమెరికా ఈ దాడికి ప్రయత్నాలకు దిగిందని ఇదే ట్రంప్ అసలు లక్ష్యమని తీవ్రంగా ఆరో పించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి స్వాతంత్ర్యం సాధించిన భారత దేశానికి నాయకత్వం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ వెనిజులా లో జరుగుతున్న ఈ అన్యాయాన్ని తక్షణమే ఖండించాలని డిమాండ్ చేశారు రోషపతి. ఐక్యరాజ్య సమితి ఈ అంశంపై ప్రేక్షక పాత్రకే పరిమితమైందని,అమెరికా సామ్రాజ్య వాదాన్ని ప్రపంచ దేశాలు వ్యతిరేకిస్తున్న ప్పటికీ,సరైన చర్యలు లేకపోవడం విచారకరమని అన్నారు.ఈ దాడి ప్రయత్నాలను టి ఎన్ టి యు సి పూర్తిగా ఖండిస్తున్నట్లు ఆయన ప్రకటించారు.అదే సందర్భంలో ఉపాధి హామీ పథకంలో ప్రతిపాదిత మార్పులపై రోషపతి తన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది గ్రామీణ కూలీల జీవనాధారమైన ఈ పథకం తోనే పట్ట ణాలకు వలసలు తగ్గాయని,కొత్తగా ప్రవే శపెట్టిన జి రామ్ జి పథకం అమలైతే తిరిగి గ్రామాల నుంచి పట్టణాలకు వల సలు పెరిగే ప్రమాదం ఉందని రోషపతి హెచ్చరించారు.పాత పద్ధతిలోని మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొన సాగించాలని,జి రామ్ జి పథకాన్ని సవరించాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ కార్మికుల హక్కుల పరిరక్షణకు అసెంబ్లీలో తీర్మానం చేయడం గర్వకారణమని శీతల రోషపతి కొనియాడారు. కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే లేబర్ కోడ్ లను కూడా రద్దు చేయాలని, పాత కార్మిక విధానాలనే తెలంగాణలో అమలు చేసేలా అసెంబ్లీలో మరో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ నాయకురాళ్లు ఎం.శారద,రజిత జానకి, తిరుపతమ్మ,నాగమణి,భవాని తదితరులు పాల్గొని కార్మికుల సమస్యలను వివరించారు.ఉపాధి హామీ పథకం కొనసాగింపుపై రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.



# మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేయాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

మున్సిపల్ ఎన్నికల్లో మహిళ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు అనురాధ ప్రగడ కిషన్ రావు అన్నారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్ హౌస్ లో జరిగిన మహిళా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ నాయకులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రైతు భరోసా వంటి ఫదకాలపై ఇంటింటికి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అన్నారు. మహిళా కాంగ్రెస్ లో పని చేసే వారికి పార్టీలో ప్రాధాన్యత కల్పించాలని ఆమె డిసిసి అధ్యక్షులు గుడిపాటి నరసయ్యకు విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో కూడా మహిళా కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాగమణి రెడ్డి ఇంఛార్జ్ జనరల్ సెక్రెటరీ, వేములకొండ పద్మ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, ఊట్కూరు దివ్య, అనితారెడ్డి జయమ్మ, సావిత్రమ్మ,, విజయ తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండ జ్యోతి జన్మదినం సందర్భంగా ఏరియా ఆసుపత్రి నందు అల్పాహారం పంపిణీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు, పబ్లిక్ క్లబ్ ఈసీ మెంబర్ రాచకొండ శ్రీనివాస్ సతీమణి రాచకొండ జ్యోతిపుట్టినరోజు సందర్భంగా మంగళవారం నాడు స్థానిక ఏరియా హాస్పిటల్ లో పేషంట్ల సహాయకులకి 200 మందికి అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక ఏరియా హాస్పిటల్ లో గత మూడు సంవత్సరాల నుంచి ప్రతి రోజు ఉదయం ఉచిత అల్పాహారాన్ని దాతల సహకారంతో భానుపురి సేవ బృందం ఆద్వర్యంలో తాము నిర్వహిస్తున్నామని తెలిపారు. సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి నందు భానుపురి సేవా బృందం శ్రీరంగ0 రాము ఆద్వర్యంలో 100 మంది రోగులకు చపాతిలను పంపిణీ చేశారు. రాచకొండ శ్రీనివాస్ సూర్యాపేట లో వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ సభ్యులుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, గో సేవ లో భాగస్వాములు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో భానుపురి సేవా బృందం సభ్యులు శ్రీరంగం రాము, కలకోట లక్ష్మయ్య, గుండా శ్రీధర్, వెంపటి శబరినాథ్, జూలకంటి నాగరాజు, మిట్టపల్లి రమేష్ శ్రీదేవి యమ సంతోష్ లు పాల్గొన్నారు.





# నో హెల్మెట్ నో పెట్రోల్ లైన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర పద్మశాలి మహిళా సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

**దేవరకొండ నీలగిరి వార్త**

రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు దేవరకొండ పట్టణంలోని డిఎస్పి శ్రీనివాసరావు, సిఐ వెంకట్ రెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ, పట్టణ పద్మశాలి మహిళ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నో పెట్రోల్ నో హెల్మెట్ అనే నినాదంతో పోలీస్ స్టేషన్ నుండి మీనాక్షి సెంటర్ బస్టాండు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ వద్ద మానవహారం నిర్వహించి మాట్లాడారు ఈ సందర్భంగా పోలీసులు మహిళలు మాట్లాడుతూ హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం అధికంగా జరుగుతున్నాయని సర్వేలు చెప్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాలనుఅరికట్టాలని వారు తెలిపారు. ఇకనుండి నో హెల్మెట్ నో పెట్రోల్ అనే నినాదాన్ని మరింత ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సందర్భంగా దేవరకొండ క్లబ్ ఆఫ్ సహస్ర పద్మశాలి సంఘం మహిళలకు డిఎస్పి సీఐ శ్రీనివాసరావు సీఐ వెంకటరెడ్డి లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ప్రెసిడెంట్ భాగ్యలక్ష్మి , శ్రీదేవి, ఉష, రాజేష్, శ్రీను, యాదమ్మ, పార్వతి, పట్టణ పద్మశాలి మహిళ సంఘం అధ్యక్షురాలు జయలక్ష్మి, జోష్ణ , విజయలక్ష్మి, ముత్తమ్మ ,సువర్ణ, చంద్రకళ, నిర్మల ,యాదేశ్వరి, యాదమ్మ ,నిరంజన్, ఎస్సై లు నారాయణరెడ్డి, సాలకమ్మ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చందంపేట సర్పంచ్ ను సన్మానించిన ఉపాధ్యాయులు

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

చందంపేట సర్పంచిగా ఇటీవల ఎన్నికైన సాధిక్ ను మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం లీలరాణి ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ గ్రామంతో పాటు పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఆమె తెలిపారు పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారని పాఠశాల ను మరింత అభివృద్ధి పరచాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జబ్బు శ్రీశైలం, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, కొండయ్య ,మధు, చౌదరి, రామచంద్రం ,విజయ ,సంధ్యారాణి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు లో పాల్గొన్నారు.



# శ్రీ గోదా శ్రీనివాస కళ్యాణాన్ని జయప్రదం చేయాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లాలో అత్యంత వైభవంగా జరుగు శ్రీ గోదాశ్రీనివాస కళ్యాణం విజయవంతం చేయాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు. మంగళ వారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాల ఆచార్యులు, భక్తులతో కలిసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఒకే వస్త్ర దారణతో సుమారు 1200 మంది దంపతులు కూర్చోవడం అభినందనియమన్నారు. ప్రతి సంవత్సరం మాదిరీ గానే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాలయ ప్రధాన అర్చకులు నల్లన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు తెలిపారు. ప్రతి రోజు ధనుర్మాసం సందర్భముగా 500 మంది తిరుప్పావై లో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, గజ్జల రవీందర్, రంగినేని మాధవరావు, సత్యనారాయణ, ఆండాళ్ గోష్టి, వికాస తరంగిణి సభ్యులు, అర్చకులు సంకర్షణ చార్యులు ,శ్రీహరి ఆచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిఎంఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 29 మంది లబ్దిదారులకు మొత్తం రూ. 11,88,500/- విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యున్నత ప్రాధాన్యత. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం మా బాధ్యత. ప్రతి అవసరమైన కుటుంబానికి సకాలంలో సాయం అందేలా నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు. గత 18 నెలల కాలంలో ఇప్పటివరకు సూర్యాపేట నియోజకవర్గంలోని 73 మంది లబ్దిదారులకు రూ. 30,98,500/- విలువైన ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైందని పేర్కొన్నారు. ఇది ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కలిగిన నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, మాజి కౌన్సిలర్ లు షఫివుల్లా, వెలుగు వెంకన్న, యాట ఉపేందర్, వల్దాసు దేవేందర్, ఫరూక్, దొంతిరెడ్డి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# యువకులను అభినందిస్తున్న గ్రామస్తులు

## - కొక్కిరేణి యువ సేవాసమితి ఆధ్వర్యంలో
## - గ్రామ దేవాలయ ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగిస్తున్న యువత

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

జనవరి 6మునగాల:మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో కొక్కిరేణి యువ సేవాసమితి ఆధ్వర్యంలో గ్రామ దేవాలయ ఆవరణలో ఉన్నటువంటి చెత్తను తొలగించి శ్రమదానం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని వారిని అభినందించారు ఇదే విధంగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వివిధ గ్రామ అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొని వారి వంతు కృషి చేయవలసిందిగా కోరారు.



# సంక్రాంతి సెలవులకు సొంత ఊర్లకు వెళ్తున్నారా!! దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

## - ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**



జనవరి 6మునగాల:మునగాలమండల ప్రజలకు విజ్ఞప్తి సంక్రాంతి సెలవులకు సొంత ఊర్లకు వెళ్లే మండల ప్రజలు దొంగతనాల పట్ల జాగ్రత్తగా ఉండాలని మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ సూచించారు, ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేవారు బంగారమే ఇంట్లో ఉంచ కుండా బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవాలని కోరారు. ప్రయాణ సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తూ ఆయా ప్రాంతాల్లో గస్తీ ముమ్మరం చేస్తామన్నారు. కాలనీలలో అను మానితులు కనిపిస్తే డయల్ 100 కు సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించాలని, ఆయన విజ్ఞప్తి చేశారు.

# నేలమర్రి గ్రామానికి బస్ సర్వీసులు పునరుద్ధరించాలి

- డివైఎఫ్ఐ మునగాల మండల అధ్యక్షులు బచ్చలకూర సురేందర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**



జనవరి 06మునగాల:కోదాడ నియోజకవర్గ మరియు మండల కేంద్రం నుండి నేలమరి గ్రామానికి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని డివైఎఫ్ఐ మునగాల మండల అధ్యక్షులు బచ్చలకూర సురేందర్ గారు ఈరోజు ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ గతంలో నేలమరి గ్రామానికి కోదాడ నుండి మునగాల తాడువాయి వెంకట్రాంపురం మీదుగా బస్ సర్వీసులు నడిచేవి కానీ వాటిని గత కొంత కాలంగా నిలిపివేయడం వల్ల ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ముఖ్యంగా పై చదువుల కోసం పట్టణాలకు వెళ్లే వారికి బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు కావున ప్రయాణికులు , ప్రజల మరియు విద్యార్థుల సౌకర్యార్థం తాడువాయి వెంకటరాంపురం మీదుగా నేలమర్రి గ్రామానికి బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

# హలో మాదిగ చలో కోదాడ

- జనవరి ,10 న ఛలో కోదాడ...
- కర్ల రాజేష్ సంతాప సభను జయప్రదం చేయండి
- “ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నరేష్ మాదిగ
- తోగ్గరాయి గ్రామంలో సన్నాహక సమావేశం....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

జనవరి 6కోదాడ మండలంలోని తొగర్రాయి గ్రామంలో మాదిగ యువకులతో బుధవారం రాత్రి సమావేశం నిర్వహించడం జరిగింది.జనవరి 10న కోదాడ పట్టణంలో నిర్వహించబోయే కర్ల రాజేష్ సంతాప సభజయప్రదం చేయడానికి గ్రామం నుండి పెద్ద ఎత్తున మాదిగ ప్రజలు తరలిరావాలని కోరడం జరిగింది.జనవరి 10న జరగబోయే చలో కోదాడ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు.ఈకార్యక్రమాన్ని రాష్ట్రనాయకులు కొండపల్లి ఆంజనేయులు మాదిగ, గారు సమన్వయం చేయగా మరో రాష్ట్రనాయకులు ఎలమర్తి రాము మాదిగ,అధ్యక్షత వహించారు.ఈకార్యక్రమంలో నాతోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎమ్మార్పీఎస్ కోదాడనియోజకవర్గ ఇన్చార్జి, ఎంఎస్పి జిల్లాఅధికార ప్రతినిధిఏపూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులుఉపేందర్ మాదిగ, కాలనీవాసులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.





# పనిచేసే వారికే పార్టీ ప్రాధాన్యత ఇస్తుంది

- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని జే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సూర్యాపేట పట్టణ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రెటరీ రవి బాబు,రాష్ట్ర నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి రాజు, ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తండు శ్రీనివాస్ యాదవ్ ,మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, డాక్టర్ రామ్మూర్తి, వెలుగు వెంకన్న అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డ్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలకు, పట్టణ పుర ప్రముఖులకు, 48 వార్డుల కౌన్సిలర్లకు, మాజీ కౌన్సిలర్లకు, మహిళా సోదరీమణులకు, కార్యకర్తలకు, నాయకులకు అందరికీ హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే బ్రహ్మాండంగా గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించిందని, సూర్యాపేట నియోజకవర్గంలో మొత్తం 117 గ్రామపంచాయతీలకు గాను 73కి పైగా సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. అదే విధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా మున్సిపల్ కార్యాలయంపై ఎగరాల్సిందే అని ధీమా వ్యక్తం చేశారు. సంక్రాంతి తర్వాత మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని, ఫిబ్రవరి రెండో లేదా మూడో వారంలో ఎన్నికలు జరిగే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. అందుకే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలి, పార్టీని గెలిపించే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండు సంవత్సరాల క్రితం జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సోనియా గాంధీ , రాహుల్ గాంధి, మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో మరియు రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పదవీ ప్రమాణస్వీకారం చేసిన వారం రోజుల్లోనే ఆరు గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారెంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలవు తున్నాయని తెలిపారు. పేదల కోసం ఇచ్చిన హామీలకే కాకుండా, ఇవ్వని హామీలను కూడా నెరవేర్చుతున్న ప్రభుత్వం రేవంత్ అన్న ప్రభుత్వం అని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి ఆరు కిలోల సన్నబియ్యం ఉచితంగా అందించడం, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ బతుకమ్మ పండుగ సందర్భంగా చీరల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రైతు భరోసా, రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. రైతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత, రైతు భరోసా, సన్నబియ్యానికి బోనస్ ఇచ్చే పథకం వంటి కార్యక్రమాలను రేవంతన్న ప్రభుత్వం బ్రహ్మాండంగా అమలు చేస్తోందని తెలిపారు.టికెట్ల విషయంలో ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, వర్గాలుఉపవర్గాలు అనే ఆలోచనలు వద్దని స్పష్టంగా చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించిందని, ఏ వార్డులో గెలిచే అవకాశం ఉన్న అభ్యర్థికే టికెట్ ఇస్తామని తెలిపారు. గెలుపే లక్ష్యంగా మాత్రమే టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గెలిచే అభ్యర్థికి టికెట్ ఇస్తుందని, ప్రజల్లో ఆదరణ ఉన్నవారికే అవకాశాలు వస్తాయని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎవరి సొత్తు కాదు, ఎవరి జాగీరు కాదు. ఇది మనమందరం కలిసి తెచ్చుకున్న పార్టీ. మన త్యాగాలతో నిలబడిన పార్టీ అని అన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో, మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో అందరికీ న్యాయం చేస్తామని, ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దే బాధ్యత తమదేనని చెప్పారు.




# జిల్లాలో పుష్కలంగా యూరియా స్టాక్

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- 11,817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉంది- యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 6:**

జిల్లాలో యూరియా స్టాక్ పై దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని, జిల్లాలో యాసంగి సాగుకు అవసరమైన మేర స్టాక్ పుష్కలంగా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్ల వద్ద అందుబాటులో ఉంచి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో 11 వేల 817 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 25 వేల 773 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలంలో సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల వద్ద యూరియా నిల్వలను అందుబాటులో ఉంచడమే కాకుండా, సకాలంలో సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి దృష్టికి తీసుకుని రావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# అభివృద్ధి బాటలో ఎల్లారెడ్డి - ఎమ్మెల్యే విన్నపానికి సీఎం వరాల జల్లు!

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రగతి ప్రస్థానంలో మరో కీలక అడుగు పడింది. ప్రజా సమస్యలే అజెండాగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, అసెంబ్లీ సమావేశాల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ఈ భేటీ ఎల్లారెడ్డి ప్రజల్లో సరికొత్త ఆశలను చిగురింపజేసింది.సమస్యల విన్నపం – పరిష్కారానికి మార్గంనియోజకవర్గంలోని మారుమూల గ్రామాల రహదారులు, సాగునీటి వనరులు మరియు మౌలిక సదుపాయాల కల్పనలో ఎదురవుతున్న అడ్డంకులను ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న స్థానిక సమస్యలను వివరించి, వాటికి తక్షణ నిధులు మంజూరు చేయాలని కోరారు.ముఖ్యమంత్రి వరాల జల్లుఎమ్మెల్యే మదన్ మోహన్ రావు విన్నపాలకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. లి నిధుల హామీ: నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. లి ప్రత్యేక చొరవ: కొన్ని దీర్ఘకాలిక సమస్యలను తానే స్వయంగా పర్యవేక్షించి, ఉన్నతాధికారులతో చర్చించి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు.



# ఏసీబీ వలలో అవినీతి తిమింగలం: రూ. 50 వేలు లంచం తీసుకుంటూ దొరికిపోయిన తహసీల్దార్!

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

భూమి రికార్డుల సవరణ కోసం సామాన్యులను వేధిస్తున్న మరో అవినీతి అధికారి ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. వారసత్వ భూమి మ్యుటేషన్ కోసం లంచం డిమాండ్ చేసిన నాగిరెడ్డిపేట తహసీల్దార్ శ్రీనివాసరావును, ఆయన ప్రైవేట్ అసిస్టెంట్ అజయ్‌ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.అసలేం జరిగిందంటే?నాగిరెడ్డిపేట మండలానికి చెందిన ఓ రైతు తన పేరు మీదకు వారసత్వంగా వచ్చిన ఒక ఎకరం భూమిని మార్పిడి చేయించుకోవడానికి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగారు. అయితే, ఈ పని పూర్తి చేయడానికి తహసీల్దార్ శ్రీనివాసరావు రూ. 50 వేలు ఇస్తేనే ఫైలు ముందుకు కదులుతుందని తేల్చి చెప్పారు. ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి విసిగిపోయిన బాధితుడు చివరకు ఏసీబీని ఆశ్రయించారు.రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న అధికారులు:మంగళవారం మధ్యాహ్నం తహసీల్దార్ కార్యాలయంలో తన సహాయకుడు అజయ్ ద్వారా బాధితుడి నుండి లంచం డబ్బులు తీసుకుంటుండగా, మాటు వేసిన ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేశారు. వారి వద్ద నుండి లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు. రసాయన పరీక్షల్లో నిందితులు లంచం తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యింది.ముమ్మరంగా సోదాలు:తహసీల్దార్ పట్టుబడిన వెంటనే అధికారులు అలర్ట్ అయ్యారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఉన్న శ్రీనివాసరావు నివాసంలో ఏసీబీ బృందాలు ఏకకాలంలో సోదాలు చేపట్టాయి. అక్రమంగా సంపాదించిన ఆస్తుల వివరాలపై ఆరా తీస్తున్నారు.“అవినీతికి పాల్పడే అధికారులు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తే లేదు“ అని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ గౌడ్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎవరైనా లంచం అడిగితే 1064 నంబర్‌కు పిర్యాదు చేయాలని కోరారు.



# విలేజ్ అంతర్గాంలో విద్యుత్ శాఖ ప్రజా బాటప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం: ఏఈ శంకర్

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: జనవరి 06 :**

ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం విలేజ్ అంతర్గాం గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజల నుంచి విద్యుత్‌కు సంబంధించిన సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార మార్గాలను సూచించారు.ఈ సందర్భంగా అంతర్గాం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శంకర్ మాట్లాడుతూ, ప్రతి గ్రామంలో ప్రజా బాట నిర్వహించడం ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరిస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించినట్లు చెప్పారు. విద్యుత్ ద్వారా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్రామ ప్రజలు తెలిపిన ప్రస్తుత సమస్యలతో పాటు మరే ఇతర విద్యుత్ సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దారవేణి జ్యోతి, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ శంకర్, సబ్ ఇంజనీర్, లైన్ ఇన్‌స్పెక్టర్, లైన్‌మెన్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఎల్లారెడ్డిలో ఇంటి తాళం ఇచ్చి వెళ్తే బీరువాలో నగలు మాయం!

- ఎస్సై బొజ్జ మహేష్

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

మండల కేంద్రంలో ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడిన గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 9 తులాల బంగారం, నగదును ఎత్తుకెళ్లారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం..ఎల్లారెడ్డి మండల కేంద్రానికి చెందిన వంగరి రవీందర్ ఈ నెల 4వ తేదీన తన కుటుంబంతో కలిసి దేగ్లూర్ వెళ్లారు. వెళ్లే సమయంలో ఇంటి భద్రత కోసం తన బావమరిది వెంకట్కు ఇంటి తాళాలు ఇచ్చి, రాత్రి పూట ఇంట్లోనే పడుకోమని చెప్పారు. బాధితుడు దేగ్లూర్ నుంచి తిరిగి 5వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఇంటికి చేరుకున్నారు.చోరీ గుర్తింపు:మంగళవారం (6వ తేదీన) రవీందర్ ఏదో పని మీద ఇంట్లోని బీరువా తెరిచి చూడగా, అందులో ఉండాల్సిన 9 తులాల బంగారు ఆభరణాలు మరియు కొంత నగదు కనిపించకుండా పోయాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి లోపలికి ప్రవేశించి ఈ దొంగతనానికి పాల్పడ్డారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పోలీసుల దర్యాప్తు:బాధితుడి ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించి, క్లూస్ టీం సాయంతో ఆధారాలు సేకరిస్తున్నారు. త్వరలోనే దొంగలను పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేశారు.ముఖ్య అంశాలు: లి బాధితుడు: వంగరి రవీందర్ లి చోరీ జరిగిన సొత్తు: 9 తులాల బంగారం, నగదు లి ప్రధానాంశం: ఇంటి తాళం బావమరిదికి ఇచ్చి వెళ్లిన సమయంలోనే చోరీ జరగడం గమనార్హం.

# ప్రదర్శన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం శ్రేణులు

- ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహిస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఐ(ఎం) నాయకులు - ఎంపీడీవో కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందిస్తున్న నాయకులు
- ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న కె.వి.రామిరెడ్డి- విబిజి రామ్ జి 2025 చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి - వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, పాలేరు డివిజన్ అధ్యక్షులు కె.వి రామిరెడ్డి

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

వ్యవసాయ కార్మికులకు జీవనాధారంగా యూపీఏ హయాంలో వామపక్షాల సహకారంతో తీసుకొచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం తెచ్చిన విబిజి రాంజీ 2025 చుట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, పాలేరు డివిజన్ అధ్యక్షుడు కె.వి రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న పేద ప్రజల, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ, సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తొలుత సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనం నుండి భారీ ప్రదర్శనగా బయలుదేరి ఎంపీడీవో కార్యాలయంకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల పని భద్రతకు తీవ్ర ఆటంకం కలిగించే, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విబిజి రాంజీ 2025 చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గత రెండు దశాబ్దాలుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా లక్షలాది మంది పేద వ్యవసాయ కార్మికులకు పని కల్పిస్తూ జీవనాధారంగా మారిందన్నారు. నేడు బిజెపి తెచ్చిన విబిజి రాంజీ చట్టం ద్వారా వ్యవసాయ కార్మికులు జీవనోపాధి కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా గతంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు 10 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో వ్యవసాయ కార్మికులకు పని కల్పించగా నేడు 60 శాతం కేంద్రం 40 శాతం రాష్ట్రాలు భరించాలనే విధానంతో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు పూనుకుందన్నారు. ఈ బిల్లు ప్రకారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రాంతాల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వాలు పని కల్పించాలని మిగిలిన రాష్ట్రాలలో వ్యవసాయ కార్మికులు పని హక్కును కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. గ్రామ పంచాయతీ ప్రణాళికలు బ్లాక్ జిల్లాస్థాయిలో నేషనల్ రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ స్టాక్స్ లో కలుపుతారని తద్వారా గ్రామంలోని




అవసరాలు కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా మారుతుందన్నారు. ఇలాంటి అనేక అంశాల ద్వారా గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే హక్కుని పేద ప్రజల కుటుంబ జీవనాన్ని ఈ బిల్లు విచ్ఛిన్నం చేసే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి పేద ప్రజలకు పని హక్కు కల్పించే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతధంగా కొనసాగించాలని, లేనియెడల వ్యవసాయ కార్మికులను, రైతులను, పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఎంపీడీవో ఎం ఎర్రయ్యకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్, గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి రచ్చ నర్సింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పెదపాక మల్లేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, ఎస్ కే మహిముద్, మందడపు మురళీకృష్ణ, గడిపూడి వెంకటేశ్వర్లు,(స్వామి), పోతన పోయిన పెరుమాళ్ళు, మున్నంగి లక్ష్మి, ఎడవల్లి సైదమ్మ, గురజాల ఉపేందర్ రావు, కొప్పుల సైదులు, పగడాల నాగేశ్వరరావు, సిరికొండ వెంకట్రావమ్మ, కోలిక పొంగు వెంకట నరసయ్య, గరికపాటి మధు, సిపిఐ(ఎం) నాయకులు ఏటుకూరి రామారావు, భూక్య కృష్ణ, మారుతి కొండలరావు, దండ సూర్యనారాయణ, నెల్లూరు వీరబాబు, దేగల వెంకటేశ్వర రావు, గాదె వెంకటేశ్వర్లు, కాల్వ కోటేశ్వర రావు, గురజాల వెంకటేశ్వర్లు, మంకెనపల్లి ధనకోటి మంకెనపల్లి నరసింహారావు, ఊటుకూరి కుటుంబరావు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు...

# చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ సభ

- 20న జాతీయ స్థాయి సెమినార్
- 12న కవి సమ్మేళనం
- బహిరంగ సభకు హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, డి. రాజా
- ర్యాలీలు, సభలు, సమావేశాలతో విస్తృత ప్రచారం
- ఆహ్వాన సంఘ కార్యదర్శి భాగం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**జనవరి 6:**

చరిత్రలో నిలిచిపోయేలా సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మంలో జనవరి 18న నిర్వహిస్తున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు, శతాబ్ది ఉత్సవాల ఆహ్వాన సంఘ కార్యదర్శి బాగం హేమంతరావు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంతో పాటు దక్షిణాది రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం సిపిఐ కార్యాలయంలో ఏపూరి లతాదేవి అధ్యక్షతన జరిగిన -సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జాతీయ స్థాయి సభ జరగడం ఇదే మొదటిసారి అని వందేళ్ల సిపిఐ సమర చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు సమకాలిన రాజకీయ పరిస్థితులు, మతోన్మాద ప్రమాదం, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు -తదితర విషయాలను నేటి తరానికి తెలియజేసి భవిష్యత్తు పోరాటాలకు కార్యోన్ముఖులను చేసేందుకు ఈ సభ దోహదపడుతుందన్నారు. ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ కళాశాల మైదానంలో జరిగే ఈ సభకు అన్ని రాష్ట్రాల నుంచి సిపిఐ నాయకులు హాజరుకానున్నట్లు ఆయన -తెలిపారు. జనవరి 19 నుంచి 21 వరకు జాతీయ కౌన్సిల్ సమావేశాలు ఖమ్మం సప్తపది ఫంక్షన్హాల్లో జరుగుతాయన్నారు. 18న బహిరంగ -సభ సందర్భంగా స్థానిక పెవిలియన్ మైదానం నుంచి 15వేల జనసేవాదళ్ కార్యకర్తలు కవాతు చేస్తారని వీరితో పాటు కళాకారులు వృత్తి సంఘాలకు ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజా సంఘాల కార్యకర్తలు ఆయా వృత్తుల వేషధారణలతో పాల్గొంటారని హేమంతరావు తెలిపారు. శతాబ్ది -ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే సభ జయప్రదం కోరుతూ ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించినట్లు ాఆయన తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, జీపుజాతాల ద్వారా ప్రచారం జరిగిందన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో గడిచిన నాలుగు రోజులుగా జీపుజాతాలు నిర్వహించామని ఎనిమిదిన అన్ని మండలాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు జరుగుతాయని తొమ్మిదిన జిల్లా కేంద్రం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ ఉంటుందన్నారు. 10 నుంచి 14 వరకు కళారూపాల ప్రదర్శనలు ఉంటాయని ఆయన -తెలిపారు.




**20న జాతీయ స్థాయి సెమినార్ :**

ఖమ్మంలో జనవరి 20న జాతీయ స్థాయి సెమినార్ నిర్వహించడం జరుగుతుందని ఈ సెమినార్కు అన్ని వామపక్షాల జాతీయ నాయకులు హాజరుకానున్నారని హేమంతరావు తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబి, వామపక్షాల నేతలు -దీపాంకర్ భట్టాచార్య తదితరులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. భారతదేశంలో వామపక్ష ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లు అనే -అంశంపై జాతీయ స్థాయి సెమినార్ జరుగుతుందన్నారు..

**12న కవి సమ్మేళనం :**

సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను పురస్కరించుకుని జనవరి 12న స్థానిక డిపిఆర్సి భవనంలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఈ కవి సమ్మేళనానికి ప్రముఖ కవులు సుద్దాల అశోక్ తేజ, కెవిఎల్ తో పాటు అభ్యుదయ కవులు ఖమ్మం జిల్లాకు చెందిన కవులందరిని ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమానికి సంబంధించి రచనలను సేకరించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక కవితల సంకలనాన్ని విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. జనవరి 17న జాతీ య స్థాయి ఎడ్యుకేషన్ సబ్ కమిటీ సమావేశం అంతకు ముందు ప్రత్యేక కళారూపాల ప్రదర్శన జరుగుతుందని హేమంతరావు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్య దర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, వివిధ ప్రజా సం ఘాల బాధ్యులు, ఆహ్వాన సంఘ విభాగాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హక్కులు,ఎన్నికల హామీల అమలుకై పోరాడుదాం

- ఐక్య ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ.
- ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

సమాజంలో సగభాగమైన మహిళలను ఆర్థికంగా శారీరకంగా సామాజికంగా మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా మహిళా హక్కులకై ఎన్నికల హామీల అమలుకై మహిళలు రాజకీయాలకతీతంగా పోరాడాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళ సమాఖ్య ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ పిలుపునిచ్చారు. మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య వరంగల్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వరూప అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వంగల రాగసుధ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నప్పటికీ అవకాశాలు కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారని మహిళలను ఓటు హక్కుగా మాత్రమే చూస్తున్నారని, లింగ వివక్ష హింస ఆర్థిక అసమానతలు సామాజిక కట్టుబాట్లు పెంచి పోషిస్తూ మహిళలను వంటింటికే పరిమితం చేస్తున్నారని ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం మనువాదాన్ని అమలు చేయుటకు ప్రయత్నిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో పోరాటాలతో సాధించుకున్న సమాన వేతన హక్కు, గృహహింస నిరోధక చట్టం, వారసత్వ హక్కు, పని ప్రదేశాల్లో రక్షణ, ప్రసూతి ప్రయోజనాల హక్కు, గోప్యత హక్కు తదితర చట్టాలని అమలుకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఎన్నికల్లో మహిళలకు నెలకు 2,500 భృతి ఇస్తామని ఒంటరి మహిళలకు వితంతువులకు వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ ఇస్తామని ఇంకా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అమలు చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బేటి పడావో బేటి బచావో అంటూ గొప్ప మాటలు చెబుతున్న




కేంద్ర ప్రభుత్వం ఆచరణలో మహిళలపై అఘాయిత్యాలు జరిగిపోతున్న పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు రాజకీయాలకతీతంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలుగా మాలోత్ ప్రత్యూష, ప్రధాన కార్యదర్శిగా కనకం సంధ్యఅఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి డబ్ల్యు) జిల్లా అధ్యక్షురాలుగా మాలోత్ ప్రత్యూష, ప్రధాన కార్యదర్శిగా కనకం సంధ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగ సుధా తెలిపారు. జిల్లాలో మహిళా హక్కుల రక్షణకై మహిళలకు అండగా మహిళా ఉద్యమాలను ఉదృతం చేసేందుకు నూతన కమిటీ చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నూతన జిల్లా కమిటీ సభ్యులుగా ముత్యం లలిత కొత్తకొండ పూలమ్మ కైసర్ బేగం అందే వీరలక్ష్మి లెక్కలపల్లి దివ్య ఎండి ఆశా బేగం మంతెన సునీత లతోపాటు ఈక యమున పెండ్యాల లలిత మార్తసుధ లతోపాటు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడికూడా మండల కేంద్రంలో ప్రభుత్వ భూములను పరిశీలించిన.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి.మంగళవారం నడికూడా మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలో పరకాల ఇందిరా మహిళా డైరీ కి సంబంధించి బల్క్ మిల్క్ చిల్లింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. నడి కూడా లో చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకురావాలన్నారు.



## వైభవంగా శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతి స్వామి 40వ జన్మదిన వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం శ్రీ శక్తి పీఠ మాతాజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతి స్వామిని వారి 40 జన్మదినాన్ని పురస్కరించుకొని పూజ్యులు చింతాకుల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ గోవిందరాజ స్వామి గుట్ట ప్రహంగానంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 27వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ చింతాకుల అనిల్ కుమార్ వచ్చియున్నారు, ఈ కార్యక్రమంలో 27వ డివిజన్ కుల పెద్దలు నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.




## 11న జరిగే కరీమాబాద్ ఉర్సు దర్గా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన

- వరంగల్ ఏ ఎస్ పి శుభమ్నగ్రాలే,
- స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి, దర్గా పీఠాధిపతులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ ఉర్స్ జాగీర్లోని హజ్రత్ మషూక్-ఎ-రబ్బానీ రహ్మౌరి దర్గా షరీఫ్ను ఏఎస్పీ శుభమ్ నగ్రాలే, ఐపీఎస్, మంగళవారం, 6 జనవరి 2026 న సందర్శించారు. ఈ సందర్భంగా రాబోయే ఉరూస్ ఏర్పాట్లను ఏఎస్పీ పరిశీలించి, భద్రతా పరిపాలనా ఏర్పాట్లను గురించి సజ్జాదె జనాబ్ నవీద్ బాబా సాహెబ్ ఉబైద్ బాబా సాహెబ్లతో చర్చలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి పర్యవేక్షించారు. వార్షిక సాండల్ ఉరూస్ వేడుకలు జనవరి నెలలో పదకొండు పన్నెండు తేదీలలో నిర్వహించబడనున్నాయి



## ప్రపంచ తెలుగు సభలలో కొత్తపల్లికి సన్మానంపలువురి ప్రముఖుల అభినందనలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 6:**

ఏపీలోని గుంటూరు జిల్లా ఏటుకూరు హైవే శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో జనవరి 3, 4, 5 తేదీలలో మూడవ ప్రపంచ తెలుగు మహా సభలలో గుర్రం జాషువా కరుణశ్రీ సాహితీ వేదికపై జరిగిన అంతర్జాతీయ తెలుగు కవి సమ్మేళనంలో ఖమ్మం పట్టణానికి చెందిన కవి రచయిత మిమిక్రీ కళా కారుడు కొత్తపల్లి కృష్ణారావు " నా గమనం మానవతా దృక్పథం కోసం" అన్న కవితకు సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ కవి సమ్మేళనాన్ని జాతీయ కవులు డాక్టర్ ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, డాక్టర్ కలిమిశ్రీలు నిర్వహించారు. గజల్ కవి కొత్తగూడెం రాజేశ్ సంధాన కర్తగా వ్యవహరించారు. కొత్తపల్లి కృష్ణారావును ప్రాకృత భాషా శతావధాని డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్, మరో అవధాని డాక్టర్ కడిమెళ్ళ వరప్రసాద్ అభినందించారు. కొత్తపల్లికి ప్రశంసా పత్రం, మహా సభల ప్రత్యేక పతకం, శాలువాతో సత్కరించారు. ఖమ్మం వికాస వేదిక సాహిత్య సంస్థ అధ్యక్షుడు సాధనాల వేంకట స్వామి నాయుడు, లెనిన్ శ్రీనివాస్, ప్రముఖ కవి కట్టేకోల చిన నరసయ్యలు అభినందించారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఆర్కే కళాశాల సెమినార్ లో - పాల్గొన్న చైర్మన్ బాలకృష్ణ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త.**

తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్ బాలకృష్ణ రెడ్డ. కామారెడ్డి జిల్లా కేంద్రం లోని ఆర్కే డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉన్నత విద్య మరియు ఉపాధి అవకాశాలు,అనే అంశంపై ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు ప్రతి విద్యార్థి బిఎ, బిఎస్సి ,బీకాం అనే తేడా లేకుండా టెక్నాలజీని సద్వినం చేసుకోవాలని మరియు న్యాయం పైన రాజ్యాంగం పైన పూర్తి అవగాహన కలిగి బాధ్యతతో ఉండాలని ,అలాగే నేడు భారతదేశం ప్రపంచంతో ముఖ్యంగా అమెరికా లాంటి ఉన్నత స్థాయి దేశాలతో పోటీపడుతోందని రైట్ లాంచింగ్ లో సైతం అమెరికాను దాటి ముందుకు వెళ్తోందని విద్యార్థులు సైతం పోటీలో ముందుండి అద్భుత అవకాశం అందుకోవాలని వారు తెలియజేశారు. చదువుతూ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. ఈరోజు రాష్ట్రంలో, దేశంలో ,అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అద్భుత అవకాశాలు ఉన్నాయని తెలిపారు, గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆర్కే డిగ్రీ కళాశాల 24 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించి మరియు వచ్చే సంవత్సరం 25వ వసంతంలో అడుగుపెట్టి రజతోత్సవంకు సిద్ధమవుతున్నందుకు శుభాకాంక్షలు తెలిపారు. క్వాలిటీ విద్యను అందించడానికి విద్యార్థులకు మరియు ఆర్కే కాలేజీకి ఎప్పుడు వారి సపోర్ట్ ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ డాక్టర్ జైపాల్ రెడ్డి, చైర్మన్ భాస్కర్ రావు, దత్తాత్రి డీన్ నవీన్ ,ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్,శ్రీనివాస్ రెడ్డి, శంకర్, నరేష్ ,తిరుపతిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.







# సామాజిక సేవలే స్ఫూర్తి - ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కు ఘన సన్మానం అభినందనలు**
**-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత .. వి.నరేందర్ రెడ్డి**
**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు - డాక్టర్ మధు మహేష్**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్లి సామాజిక సేవలను గుర్తించిన వి.ఎన్.ఆర్. ఫౌండేషన్ చైర్మన్, ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు (తెలంగాణఉమహారాష్ట్ర) అధినేత వి. నరేందర్ రెడ్డి, ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ ను మంగళవారం కరీంనగర్, కొత్తపల్లి ఈ-టెక్నో స్కూల్లో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కరోనా విపత్కర పరిస్థితుల్లో సామాజిక స్పృహతో దాతల సహకారంతో ప్రారంభించిన అన్న దాన సేవలు నేటి వరకు నిర్విఘ్నంగా కొనసాగడం ప్రశంసనీయమని అపత్తులో అవసరం ఉన్న వారికి ఆర్థిక సహాయం చేయడం, పలు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలవడం అభినందనీయ మని పేర్కొ న్నారు. ఇలాంటి సేవా భావన మరింత విస్తరించాలని, భవిష్యత్తు లోనూ ట్రస్ట్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షంచారు అనంతరం డాక్టర్ మధు మహేష్ మాట్లాడుతూ, తమ సేవలకు గుర్తింపు లభించడం సంతోషకరమని తెలిపారు. దాతల సహకారం స్వచ్ఛంద సేవకుల అంకిత భావంతోనే ట్రస్టు కార్యక్రమాలు విజయ వంతంగా కొనసాగుతున్నా యని చెప్పారు. భవిష్యత్తు లోనూ అన్నదానంతో పాటు అవసరమైనవారికి సహాయం అందిస్తూ సమాజానికి ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో వి.ఎన్.ఆర్. ఫౌండేషన్ సభ్యులు, మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సభ్యులు పీవీ.మాధవరాజు పాల్గొన్నారు.



# వేములవాడలో సంచార జాతుల సమ్మేళనం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో వేములవాడ పద్మావతి కల్యాణ మండపంలో వేములవాడలోని 12 సంచార జాతి కులాల కుటుంబాల సమ్మేళనం మంగళవారం జరిగింది. దీనికి అఖిల భారత సమరసతా కళా విభాగం రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అత్యంత నిరుపేదలు రాజ్యాంగ ఫలాలు అందకుండా నిర్లక్ష్యం చేయబడిన ఈ సంచార జాతి కులాల పట్ల తరతరాలుగా వివక్షత కొనసాగుతున్నదని అందువల్ల తెలంగాణాలో సంచార జాతి ప్రజల మధ్య సమరసాతా వేదిక సర్వే నిర్వహించి వారి సమస్యలు ప్రభుత్వానికి నివేదిస్తుందని చెప్పారు. సంచారా జాతి పిల్లలకు హైదరాబాద్ లో ఉచిత విద్య అందిస్తున్నామని తెలిపారు. చదువుకున్నప్పుడే సంచార జాతర కుటుంబాల్లో సరియైన జీవన వికాసం పెంపొందించుకుంటారని, సంచార జాతులకు నిజమైన రిజర్వేషన్లు ప్రతీక ఆర్థిక బడ్జెట్ రాష్ట్రం కేటాయించాలని పేర్కొన్నారు.అనంతరం రాష్ట్ర వైద్యుల సంఘం కార్యదర్శి డా సురేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లల్ని చదివించాలని, బిక్షాటన మానెయ్యాలని,స్వాభిమానంగా బ్రతకాలని చెప్పారు. అనంతరం సంచార కుటుంబాలకి చలికాలం నుండి రక్షించుకోవడానికి 200 దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ బాబు, కొల్లూరి రామారావు, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, రాష్ట్ర నాయకులు గోపు బాల రాజు, సంతోష్ కుమార్, సామాజిక సమరసత కార్యకర్తలు పాల్గొన్నారు.



# మందులు లేని వైద్యం.. ఆరోగ్యానికి నిదర్శనం బీసీ సాధికారిత సంఘం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడలో ఉచిత అక్యుప్రెషర్ చికిత్స శిబిరం విజయవంతంఆరు రోజుల ఆరోగ్య యజ్ఞం ముగింపు ఇతర రాష్ట్ర వైద్యులకు ఘన సన్మానంఅక్యుప్రెషర్ థెరపీతో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్: కొండ దేవయ్య పటేల్ పొలాస నరేందర్సాధికారిత సంఘం ఆధ్వర్యంలో వేములవాడలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్ర భవనంలో గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న ఉచిత అక్యుప్రెషర్, సుజోక్, వైబ్రేషన్ థెరపీ ఆరోగ్య శిబిరం మంగళవారం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిబిరంలో విశేష సేవలు అందించిన రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన వైద్యులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ సాధికారిత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్, ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ పొలాస నరేందర్ మాట్లాడుతూ.. జనవరి 1 నుండి 6 వరకు జరిగిన ఈ క్యాంపులో ఎలాంటి మందులు వాడకుండా, కేవలం శరీరంపై ఒత్తిడి కలిగించే అక్యుప్రెషర్ మరియు అయస్కాంత పద్ధతుల్లో చికిత్స అందించినట్లు తెలిపారు. మోకాలి నొప్పులు, మధుమేహం, రక్తపోటు, ఉబకాయం, వెన్నునొప్పి, పక్షవాతం, మానసిక ఒత్తిడి వంటి అనేక దీర్ఘకాలిక వ్యాధులకు డాక్టర్లు టీ.హెచ్. ముకేష్ చౌదరి, గురుప్రీత్ సింగ్, చోరా పటేల్ పలువురికి చికిత్స చేశారని పేర్కొన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని వారు ఆకాంక్షించారు. ఈ ఉచిత శిబిరాన్ని వేములవాడ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. శిబిరం ముగింపు సందర్భంగా వైద్యులను శాలువాతో సత్కరించి, రాజన్న చిత్రపటాన్ని బహూకరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నేతలు మారం కుమార్, కూరగాయల కొమురయ్య, ఉయ్యాల భూమయ్య, ఇల్లందుల వెంకటేష్, నామాల పోశెట్టి, అయిలవేని నర్సయ్య, కొండ కనుకయ్య, ఏట్టెం సాయికృష్ణ, అయిలవేని రాజు, చింతల రామస్వామి గౌడ్, దుంపటపల్లి రాజేశం, తిరుపతి, పొత్తూరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పిఎస్ హెచ్ఎం అసోసియేషన్ క్యాలండర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలో పి.ఎస్ హెచ్ఎం అసోసియేషన్ క్యాలెండర్ ను మండల విద్యాధికారి వి.వినయ కూమార్ ఆవిష్కతించారు ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులు ముందుండాలని ఎఫ్ఎల్ఎస్ మరియు ఎఫ్ఎల్ఎన్ పై పూర్తి శ్రద్ధ వహించి పిల్లల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడాలని విద్యా నైపుణ్యాలు మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి జలందర్ రెడ్డి, గడప రఘుపతిరావు, జువ్వాడి అనిల్ రావు, కటుకూరి ముఖేష్ ఎలిగేటి శ్రీలత అన్నాడి రజిత ధర్మపురి శ్రీనివాస్ శంకరయ్య పాల్గొన్నారు.







# జిల్లాలో ఘనంగా రోడ్డు భద్రతా మాస ఉత్సవాలు

**- విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రోడ్డు భద్రతా మాస ఉత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ ఆదేశానుసారం జిల్లా కేంద్రంలోని మూడు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా విద్యార్థుల్లో చైతన్యం నింపేందుకు ఈ కార్యక్రమాలను చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాల, శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ మరియు కాకతీయ హైస్కూల్ వేదికలుగా ఈ పోటీలు జరిగాయి.వ్యాసరచన పోటీలు.. "రోడ్డు ప్రమాదాల నివారణ వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు" అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీలో మొత్తం 12 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. క్విజ్ పోటీలు.. "రోడ్డు రవాణా ప్రమాదాలు" అనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీలో 10 పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను నిర్ణయించారు.ఈ పోటీలకు రిటైర్డ్ అధ్యాపకులు మద్దికుంట లక్ష్మణ్, పిల్లి ధర్మయ్యలతో పాటు అధ్యాపకులు సిహెచ్. వెంకటరమణ మరియు బి. వేణుగోపాల్ రావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి విజేతలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా రవాణా శాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్, జిల్లా సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు (ఏఎంవీఐ) బేతి రజని, పృథ్వీరాజ్ వర్మ, రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుళ్లు సౌమ్య, రమ్య, ప్రశాంత్ మరియు పాఠశాలల యాజమాన్యాలు, విద్యార్థులు పాల్గొన్నారు.






# శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలకు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్‌కు ఆహ్వానం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ త్యాగరాజస్వామి వారి ఆరాధనోత్సవాలు తేది 08 జనవరి గురువారం నుండి 12 జనవరి సోమవారం వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవనీయులు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని ఆలయ ఈవో ఎల్. రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి ఆరాధనోత్సవాలకు ఆహ్వానిం చారు. హైదరాబాదులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆలయ అర్చకులు వేద పండితులు స్వామివారి ఆశీర్వచన అందజేశారు. అనంతరం ఆలయ ఈవో స్వామివారి ప్రసాదంతో పాటు ఆరాధనోత్సవాల ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ కి అందజేశారు శ్రీత్యాగ రాజస్వామివారి ఆరాధనోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు.





# ప్రభుత్వ లక్ష్యం మద్యం వినియోగం తగ్గింపే మంత్రి కొల్లు రవీంద్ర

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రోహిబిషన్ & ఎక్సైజ్ శాఖను కేవలం ఆదాయ వనరుగా కాకుండా దశల వారీగా మద్యం వినియోగాన్ని తగ్గించే సామాజిక బాధ్యత కలిగిన శాఖగా తీర్చి దిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమనిరాష్ట్ర ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ప్రోహిబిషన్ & ఎక్సైజ్ శాఖ పనితీరుపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్‌తో కలిసి ఎక్సైజ్ శాఖ వార్షిక క్యాలెండర్‌ను అధికారులతో కలిసి మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, ఎక్సైజ్ శాఖ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, రాష్ట్రంలో అమలవుతున్న మద్యం పాలసీకి పొరుగు రాష్ట్రాల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయని తెలిపారు. బెల్ట్ షాపులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సమర్థవంతంగా నియంత్రించాలన్నారు. ఆ దిశలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత పెంచి అక్రమ మద్యం సరఫరా, నాటు సారా తయారీకి ఉపయోగించే ముడి సరుకు స్పాట్లను గుర్తించి పూర్తిగా కట్టడి చేయాలని అధికారులకు ఆదేశించారు. అవసరమైతే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంలో వెనుకాడవద్దని స్పష్టం చేశారు. నాణ్యమైన మద్యం సరఫరా చేసే విధానం లో కాకినాడలో 13 రకాల పరీక్షలు నిర్వహించే ల్యాబ్ ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, మాదక ద్రవ్యాల వినియోగం నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి చెడు చేసే నాటు సారా తయారీ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇప్పటికే 14 మందిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామని, భవిష్యత్తులో మరింత కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి వెల్లడించారు. మద్యం వినియోగం వల్ల అనారోగ్య ప్రభావానికి లోనయ్యే వారి సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా తగ్గిందని



తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఎక్సైజ్ శాఖ రెండు ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ లకు విడదీసిందని, తమ ప్రభుత్వం అధికారులోకి వొచ్చినా తర్వాత ఒకే శాఖ కిందికి తీసుకుని రావడం జరిగిందనీ తెలిపారు. మెరుగైన పనితీరు చూపాలని తద్వారా శాఖకు, రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఐడీ లిక్కర్ వినియోగాన్ని దాదాపు 90 శాతం వరకు అరికట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఐడీ లిక్కర్ వ్యాపారాన్ని జీవనోపాధిగా భావించిన వారికి ప్రత్యామ్నాయ ఆదాయ వనరులు కల్పించడంపై కూడా ప్రభుత్వం దృష్టి సారిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వై. చైతన్య మురళీ, సహాయ కమిషనర్ సీ. హెచ్. రేణుక, జిల్లా ఎక్సైజ్ అధికారులు తూర్పు గోదావరి జిల్లా సీ. హెచ్. లావణ్య, కాకినాడ జిల్లా ఏం. కృష్ణ కుమారి, డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్. కె. వి. డి. ప్రసాద్‌తో పాటు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి మంత్రి కొల్లు రవీంద్ర

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కలెక్టరేట్‌లో మైన్స్ శాఖ పనితీరుపై సమీక్ష సమావేశం మంత్రి కొల్లు రవీంద్రలి కొవ్వూరు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తున్నామని, అయినప్పటికీ ఇసుక లభ్యత ఉన్న ప్రాంతాల్లో కూడా కొన్ని సమస్యలు ఉన్నాయని , వాటిని గుర్తించి సమర్థవంతంగా అధిగమించాలని ప్రజలకు ఉచిత ఇసుక పంపిణీ చేయడం పై దృష్టి సారించాలని రాష్ట్ర ఎక్సైజ్ మైన్స్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైన్స్ శాఖ పనితీరుపై రాష్ట్ర మైన్స్ & జియాలజీ మంత్రి కొల్లు రవీంద్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో ఇసుక సరఫరా, ఉచిత ఇసుక పాలసీ అమలు, అక్రమ తవ్వకాలు, రవాణా నియంత్రణ, ప్రజల సంతృప్తి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. సమీక్ష సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో ఇసుక విధానాల్లో జరిగిన లోపాల కారణంగా భవన నిర్మాణ రంగం వెనుకబడిందని, ఇప్పుడు అలా జరగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. ఇసుక రీచ్‌ల నిర్వాహకులు అపరాధ రుసుములపై చేసిన ఆరోపణలను పరిశీలిస్తామని, అయితే చట్టబద్ధమైన విధానాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ఇసుక లభ్యమయ్యే విషయంలో లోపాలను వెంటనే గుర్తించి సరిదిద్దాలని, ఇసుక రవాణాలో బిల్లులు తప్పనిసరిగా ఉండాలని, అక్రమ రవాణా, అధిక లోడ్, అక్రమ మైనింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సంతృప్తి ముఖ్యమని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇసుక రవాణా విషయంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తుచేశారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ సర్వేలో గత మూడు నెలల్లో సుమారు 10 శాతం పెరుగుదల నమోదవడం సానుకూల పరిణామమని, ఈ స్థాయిని మరింత పెంచేలా క్షేత్రస్థాయిలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి) / జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, మంత్రివర్యులు చేసిన సూచనల మేరకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఉచిత ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయడంపై దృష్టి సారిస్తామని, అదే సమయంలో అధిక లోడ్, అక్రమ మైనింగ్, అక్రమ రవాణాపై గనులు, పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖల



సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ, ఇసుక లారీలలో ఓవర్‌లోడింగ్ కారణంగా రహదారి ప్రమాదాలు పెరిగి ప్రాణనష్టం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించేందుకు ఇసుక లారీలపై కఠిన పర్యవేక్షణ చేపట్టి అధిక లోడ్‌ను అరికట్టాలని, అలాగే నదుల్లో బోట్ల ద్వారా జరుగుతున్న అక్రమ ఇసుక తవ్వకాలను పూర్తిగా కట్టడి చేయడానికి పోలీస్ శాఖ ఇతర విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని తెలిపారు. జిల్లా గనులు & భూగర్భ శాఖ అధికారి ఫణి భూషణ్ రెడ్డి జిల్లా ప్రగతిపై వివరాలు తెలియజేస్తూ, ఏపీ ఎస్ ఎం ఎస్ ద్వారా రియల్‌టైమ్ డిజిటల్ ట్రాకింగ్ అమలుతో పారదర్శకత పెరిగిందన్నారు. జిల్లాలో 77 చట్టబద్ధ అనుమతులున్న ఇసుక రీచ్‌లలో సుమారు 4.13 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, అదనంగా అనుమతుల ప్రక్రియలో ఉన్న 43 రీచ్‌లలో 1.36 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ ఉందన్నారు. అక్రమ రవాణాపై చర్యలతో సరిహద్దు గ్రామాల్లో ఇసుక బుకింగ్‌లు సుమారు 83 శాతం తగ్గాయని, గ్రావెల్, ఓపెన్ ఎర్త్, రోడ్ మెటల్ అక్రమ తవ్వకాలపై రూ. 39.31 లక్షల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ (ఎఫ్ఏసి)/జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్, ముప్పిడి వెంకటేశ్వరరావు, జిల్లా మైన్స్ అధికారి డి. ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవో రాణి సుస్మితతో పాటు మైన్స్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్ అధికారులు, బోట్స్‌మాన్ సొసైటీ, క్వారీ యూనియన్, ఇసుక రీచ్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో లో నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భం గా ఈనెల 8 వ తేదీన ముగ్గులు పోటీ నిర్వహిస్తున్నట్లు తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జె. వి. ప్రమోద్ కుమార్ వెల్లడించారు. సీనియర్స్ జూనియర్స్ రెండు విభాగాలు పోటీలు నిర్వహిస్తామని, సీనియర్స్ విభాగం లో మొదటి ముగ్గురికి జూనియర్స్ విభాగం లో మొదటి ముగ్గురి తో పాటు 2 కన్సోలేషన్స్, పాల్గొన్న చిన్నారులందరికి ప్రోత్సాహక బహుమతిలున్నాయని తెలిపారు. తాళ్లపూడి ఆంధ్రాబ్యాంక్ విధి చివరలో కరిబండి కాలేజి, హైస్కూల్ సమీపం లో కొత్తగా ఏర్పరవుతున్న సన్ రైజ్ ఇన్ఫ్రా లే అవుట్ లో పోటీలు ముగ్గులు పోటీలు జరుగుతాయని తెలిపారు.

# మెగా పేరెంట్స్ మోటివేషన్ ప్రోగ్రాం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**



తాళ్లపూడి మండలం లోని పెద్దెవం గ్రామం లోని జి. ఎస్. రావు జిల్లా పరిషత్ హై స్కూల్ 25 వసంతాలు పూర్తయిన సందర్భం లో మెగా పేరెంట్స్ మోటివేషన్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నట్లు జి. ఎస్. రావు కుటుంభ ప్రతినిధి గెద్దం సాయిబాబు వెల్లడించారు. గురువారం మధ్యాహ్నం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, నిడదవోలు మాజీ ఎమ్మెల్యే జి. శ్రీనివాస నాయుడు అతిథులుగా ఈ కార్యక్రమానికి హాజరవుతారనిసాయిబాబు తెలిపారు.

# ఇసుక ర్యాంపులపై నిరంతరం నిఘ

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**




తాళ్లపూడి మండలం లో ఇసుక ర్యాంపులపై పర్యవేక్షణకు ప్రత్యేక రెవిన్యూ సిబ్బందిని నియమించినట్టు తాసిల్దార్ లక్ష్మీ లావణ్య తెలిపారు తాడిపూడి, పక్కిలంక, తాళ్లపూడి, వేగేశ్వరపురం బల్లిపాడు ఇసుక ర్యాంపుల వద్ద వీఆర్వోలు ఇతర సిబ్బందిని కేటాయించి నట్టు తెలిపారు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరికే ఇసుక రవాణాకు అనుమతి ఉంటుందని నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ లక్ష్మీ లావణ్య హెచ్చరించారు.

# విద్య, విలువలకు ప్రతీకగా వి.హెచ్.ఆర్ క్యాలెండర్‌డైరీ ఆవిష్కరణ

**మార్కాపురం జిల్లా జనవరి 6 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం మండలం దరిముడుగులోని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వి. హెచ్. ఆర్ విద్యాసంస్థల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వి. హెచ్. ఆర్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ వెన్నా హానుమారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్, డైరీలను అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో విద్యార్థులు, అధ్యాపకులు, ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా జీవించాలని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కళాశాలలోని అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి క్యాలెండర్‌లు, డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శంకర్ బాబు, డీన్ డాక్టర్ చంద్రరేఖ, డిప్లమా ఇన్‌చార్జి టి. మాధవితో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విద్యాసంస్థల అభివృద్ధికి మరో మైలురాయిగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.



# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి రోడ్ యాక్సిడెంట్ జరిగి మేజర్ సర్జరీతో మోకాలి వరకు కుడి కాలును కోల్పోయి మెడిసిన్, వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న పెద్దేవం గ్రామవాసి ఆకుల పోసీరావుకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరపున 6 వేలు, తోట రామకృష్ణ వెయ్యి రూపాయలు, నామన బుల్లిరాజు వెయ్యి రూపాయలు కలిపి మొత్తంగా 8 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనది.



# మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు :**

తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా ప్రోహిబిషన్ & ఎక్సైజ్ మరియు గనులు శాఖా మంత్రివర్యులు కొల్లు రవీంద్ర మంగళవారం రాజమండ్రి కి చేరుకున్నారు ఈ సందర్భంగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ , జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి మద్దిపట్ల సురేష్ ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. శాసనసభ్యులు నియోజకవర్గంలో పలు అంశాలను పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.



# విద్యార్థులకు మాదక దవ్యాలపై పై అవగాహన

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి కొవ్వూరు :**

రాష్ట్ర మరియు జిల్లా న్యాయది కార సంస్థ ల ఆదేశాలమేరకు యూత్ డే ఫెస్టివల్స్ సందర్బంగా స్థానిక ఏబీఎన్ పిఆర్‌అర్ డిగ్రీ కళాశాల నందు మండల న్యాయ సేవా సంస్థ కొవ్వూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం న్యాయఅవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు వై. ప్రకాష్ రావు. పి హరీష్ పాల్గొన్నారు. న్యాయవాదులు మాట్లాడు తు యువత డ్రగ్స్ వంటిచెడు అలవాట్ల కు లోను కాకూడదని ఈ అలవాట్ల వల్ల న జీవితలు నాశనమం అవుతాయని అలాగే ఆరోగ్యం దెబ్బ తింటున్నదని అన్నారు చదువు పట్ల శ్రద్ధ వహించలని బాగా చదువు కొని మంచి స్టాయి కి ఎదగాలని సమాజం మంచి పౌరులు గా పేరు తెచ్చుకో వాలని అన్నారు బాగా చదువు కొని తల్లి తండ్రల కు ఉపాధ్యా యుల కు కళాశాల కు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు వై. ప్రకాష్ రావు పి. హరీష్ సోఫియా విష్ణు ప్రియా ప్రియా ఏ. బి. ఎన్. కళాశాల ప్రిన్సిపాల్ ఎం రామ్మోహన్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్ కళాశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్య ర్డులు పాల్గొన్నారు.




# నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఉప్పులేటి నరేష్ తెలిపారు. మందమర్రి మండల కేంద్రంలోని సింగరేణి పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా కమిటీ అధ్యక్షులు మంతెన సదానందం, ఉపాధ్యక్షులుగా పులిపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల చిరంజీవి, సహాయ కార్యదర్శిగా గడ్డం మహేష్, కోశాధికారిగా వేల్పుల చిన్న చిరంజీవి లకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలలో చదివే విద్యార్థుల ఉజ్వలమైన భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్య, సౌకర్యాల కల్పన కోసం తమ కమిటీ పని చేస్తోందని అన్నారు.



# 'మీ భూమి మీ హక్కు'తో రైతులకు భరోసా - కందుల నారాయణరెడ్డి

**మార్కాపురం జిల్లా జనవరి 6 నీలగిరి వార్త ప్రతినిధి.**

రైతులకు పాస్‌పుస్తకాల విషయంలో ఇప్పటికి విముక్తి లభించిందని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం మండలం రామచంద్రపురం గ్రామంలో నిర్వహించిన 'మీ భూమిమీ హక్కు' నూతన పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రైతుల పాస్‌పుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన బొమ్మను ముద్రించుకోవడమే కాకుండా, సరిహద్దు రాళ్లపై కూడా చిత్రాలు ముద్రించడంతో రైతులకు తీవ్ర అసంతృప్తి, అభద్రత భావం ఏర్పడిందని విమర్శించారు. ఆ పరిస్థితి నుంచి రైతులను విముక్తి చేసి, వారి హక్కులకు భరోసా కల్పించేందుకే ఇప్పుడు ప్రభుత్వ రాజ్యముద్రతో ముద్రించిన నూతన పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భూమిపై రైతుల హక్కు స్పష్టంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకువచ్చేందుకు 'మీ భూమిమీ హక్కు' కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులలో ఉన్న అనుమానాలు తొలగి నమ్మకం పెరుగుతుందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు.



# ఏపీడబ్ల్యూజే యూనియన్ ని బలోపేతం చేద్దాం

**మంత్రాలయం, జనవరి 4 (నీలగిరి వార్త)**

మంత్రాలయంఏపీయూడబ్ల్యూజే యూనియన్ ని అందరూ కలిసి బలోపేతం చేద్దామని ఏపీయూడబ్ల్యూజే తాలూకా అధ్యక్షులు జయరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా, జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్, పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మంత్రాలయం లోని రివేరా ఇన్ వసతి గృహంలో ఏపీయుడబ్ల్యూజే గౌరవ అధ్యక్షులు వీరశేఖర్ శెట్టి, ప్రధాన కార్యదర్శి హుస్సేని, కోశాధికారి సాబువలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏపీడబ్ల్యూజే నూతన మండల కమిటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గంలో ఏపీయుడబ్ల్యూజే యూనియన్ ని బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలోని జర్నలిస్టు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఫిబ్రవరి నెలలో విజయవాడలో జరిగే 11న ప్లీనరీ సమావేశాన్ని అందరూ కలిసి విజయవంతం చేద్దామని అన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. ఏపీయుడబ్ల్యుజే మండల గౌరవ అధ్యక్షులుగా రానోజిరావు, మండల అధ్యక్షులుగా రఫీ, ప్రధాన కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారిగా రామస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరాం, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్,ఈరన్న మహబూబ్, సహాయ కార్యదర్శిలుగా భీమన్న, ప్రకాష్ రెడ్డి కంతం నరసింహులు, కార్యవర్గ సభ్యులుగా కప్పన్న, రవి కుమార్, రామాంజిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం నూతన కమిటీ సభ్యులకు శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే తాలుకా ఉపాధ్యక్షులు గోవిందు,శ్రీ రాములు, కోసిగి మండల అధ్యక్షులు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



# హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్ట్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**



హత్యాయత్నం కేసులో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ ఎస్సై రాజశేఖర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ బెల్లంపల్లి నివాసి అఖిల్ మరో వ్యక్తి సంతోష్ నడుమ గొడవలు ఉన్నట్లు తెలిపారు. అఖిల్ ను హత్య చేయాలనే ప్రణాళికతో సంతోష్ సహా మరో ఐదుగురు కలసి సోమవారం రాత్రి మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ కేంద్రంగా వాహనంతో ఢీ కొట్టినట్లు అప్రమత్తమైన అఖిల్ కొద్దిపాటి గాయాలతో ఘటన స్థలం నుంచి పారిపోయినట్లు తెలిపారు. అఖిల్ ఫిర్యాదు మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని నిందితుల్లో ఒక్కరిని అరెస్ట్ చేసినట్లు మరో ఐదుగురు పరారీలో ఉన్నారని తెలిపారు.

# హోం గార్డ్ దేవయ్య కుటుంబానికి అండగా ఉంటాం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హోం గార్డ్ దేవయ్య అంత' క్రియలలో పాల్గొని,పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా ఎస్పీ,పోలీస్ అధికారులు జిల్లా పోలీస్ శాఖలో 26 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న దేవయ్య మరణం తీరనిలోటు.హోం గార్డ్ దేవయ్య కుటుంబానికి ఎల్లవేళలా అందు బాటులో ఉంటామని,26 సంవత్సరాలు పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన దేవయ్య మరణం తీరని లోటుని జిల్లా ఎస్పీ తెలియజేశారు.సోమవారం రోజున విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న సమయంలో సిరిసిల్ల బైపాస్ ప్రాంతంలోని క్రషర్ వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన దేవయ్య అంత' క్రియలలో పాల్గొని దేవయ్య పార్తివదేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగింది.స్వర్గస్తులైన దేవయ్య కు భార్య,నాలుగురు పిల్లలు ఉన్నారు.పోలీసు వ్యవస్థకు హోం గార్డ్ దేవయ్య మరణం తీరని లోటుని, బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఎస్పీ గారి వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు నాగేశ్వరరావు, రవి, మొగిలి, ఆర్.ఐ కు మధుకర్,యాదగిరి, రమేష్, ఎస్.ఐ ఉపేంద్రచారి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో ఎస్సీ రిజర్వేషన్ పెంచాలి పాశం అనిల్ సామాజిక కార్యకర్త

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో డివిజన్ సంబంధించిన జనాభా ప్రతిపాదన దృష్టిలో పెట్టుకొని ఎస్సీ వర్గీకరణ చేసిన ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ అన్ని డివిజన్లో వర్తింపచేయాలని కోరుతున్నాను.ఎక్కువ ఉన్న జనాభా ప్రకారం రిజర్వేషన్ పెంచాలి. భారత రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ ప్రకారం జనాభా ప్రతిపాదన కింద ఏ డివిజన్లో ఎస్సీ జనాభా ఉంటుందో ఆ జనాభా దృష్టిలో పెట్టుకొని ఎస్సీ రిజర్వేషన్ డివిజన్ కు ఇవ్వాలని ప్రభుత్వ అధికారులను కోరుతున్నా సామాజిక కార్యకర్త పాశం అనిల్ పేర్కొన్నారు.

# శెట్టిపల్లిలో రెట్టింపు ఉత్సాహం: రైతులకు యూరియా పంపిణీ.. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'ప్రజా బాట'!

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

నేడు శెట్టిపల్లి గ్రామంలో అట్టెం శ్రీనివాస్ సర్పంచ్ ఆధ్వర్యంలో రెండు కీలక కార్యక్రమాలు దిగ్విజయంగా నిర్వహించబడ్డాయి. అటు రైతు సంక్షేమం, ఇటు ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా పాలకవర్గం మరియు అధికారులు కలిసి అడుగులు వేశారు.రైతులకు తీరిన ఎరువుల కష్టంగ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ అధ్యక్షతన, గ్రామ పాలకవర్గం సమక్షంలో స్థానిక గోదాం వద్ద రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. సాగు సమయంలో రైతులకు ఎరువుల కొరత రాకూడదనే ఉద్దేశంతో సకాలంలో వీటిని పంపిణీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ వీధుల్లో విద్యుత్ 'ప్రజా బాట'అదేవిధంగా, గ్రామంలో విద్యుత్ సమస్యల తక్షణ పరిష్కారం కోసం విద్యుత్ శాఖాధికారులు 'ప్రజా బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ (అసిస్టెంట్ ఇంజనీర్), ఏడిఈ(అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్), సబ్ ఇంజనీర్లు మరియు లైన్ మెన్లు నేరుగా పాల్గొని ప్రజల ఫిర్యాదులను స్వీకరించారు.కార్యక్రమ విశేషాలు: లి క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారమే ఈ ప్రజా బాట ముఖ్య ఉద్దేశం. లి ఏవైనా విద్యుత్ ఫిర్యాదుల కోసం 1912 నంబర్‌ను సంప్రదించాలని అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. లి ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మన్నే బాలయ్య. వార్డు మెంబర్స్. ఎం.ఆంజనేయులు. ఏ. లింగ గౌడ్. పి.రుక్మావ్వ. ఏ.అశోక్. ఏ. పద్మ. ఏ. అంజా గౌడ్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏ కృష్ణా గౌడ్. రైతులు పెద్దలు పాల్గొన్నారు.



# బొందలపాడు గ్రామంలో రీసర్వే గ్రామసభ నిర్వహించిన తహసీల్దార్ కె. చిరంజీవి

**మార్కాపురం జిల్లా, జనవరి 6 నీలగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం మండలం బొందలపాడు గ్రామంలో భూ రీసర్వే కార్యక్రమానికి సంబంధించి తహసీల్దార్ కె. చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. గ్రామ పరిధిలో ఉన్న మొత్తం 2645 ఎకరాల భూమిని రీసర్వే చేయనున్నట్లు ఈ గ్రామసభ ద్వారా రైతులకు అధికారికంగా తెలియజేశారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, రీసర్వే ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, అందరి సమక్షంలో నిర్వహిస్తామని తెలిపారు. సంబంధిత రైతులందరికీ ముందుగానే నోటీసులు జారీ చేసి, భూముల కొలతలను రైతుల సమక్షంలోనే చేపడతామని స్పష్టం చేశారు. అందువల్ల ఆయా రైతులు తమ తమ భూములకు సంబంధించిన అసలు పత్రాలు, ఆధారాలతో తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.రీసర్వే విషయమై గ్రామంలోని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించడమే రీసర్వే లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, మండల సర్వేయర్ సంజీవయ్యతో పాటు ఇతర రెవెన్యూ, సర్వే విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



# టిక్కెట్ ధరలు పెంచుకునే అవకాశం ఇవ్వండి

## హైకోర్టును ఆశ్రయించిన చిత్ర నిర్మాతలు

**హైదరాబాద్,జనవరి6 నీలగిరివార్త**

సంక్రాంతి కానుకగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాయి పలు తెలుగు చిత్రాలు. ముఖ్యంగా అగ్ర కథానాయకుడు ప్రభాస్ 'ది రాజాసాబ్', చిరంజీవి 'మన శంకరవరప్రసాద్‌గారు' చిత్రాలు వరుసగా ఒకదాని తర్వాత ఒకటి విడుదల కానున్నాయి. భారీ బ్జడెట్‌తో రూపొందిన ఈ చిత్రాల టికెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించాలంటూ ఇప్పటికే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలను కోరాయి. ఈ క్రమంలో రెండు చిత్రాల నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల అనుమతి కోసం అప్పీలు దాఖలు చేశారు. టికెట్ ధరలు పెంచకుండా గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేశారు. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోలకు కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. అత్యవసర పిటిషన్ కింద విచారణకు స్వీకరించాలని నిర్మాతల తరపు న్యాయవాదులు కోరగా, అందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ పిటిషన్లపై బుధవారం విచారణ చేయనున్నట్లు తెలిపింది. మరోవైపు 'ది రాజాసాబ్' చిత్ర బృందం ఇప్పటికే టికెట్ ధరల పెంపు విషయమై హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లలో రూ.1000 (పన్నులతో కలిపి) పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9 నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 (పన్నులతో కలిపి).. 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 (పన్నులతో కలిపి).. మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. కోర్టు ఇచ్చే ఆదేశాలననుసరించి చిత్ర బృందాలు టికెట్ ధరల విషయంలో ముందుకు వెళ్లనున్నాయి.

# చిరు కాలికి సర్జరీ అంటూ పుకార్లు

## అలాంటిదేమీ లేదని సంకేతం ఇచ్చిన నిర్మాతలు

**హైదరాబాద్,జనవరి6 నీలగిరివార్త**

అగ్ర కథానాయకుడు చిరంజీవికి శస్త్ర చికిత్స జరిగిందంటూ వస్తున్న వార్తలపై 'మన శంకరవరప్రసాద్‌గారు' నిర్మాతలు సుస్మిత, సాహు గారపాటి మాట్లాడారు. 'దీనిపై ఎలా మాట్లాడాలో తెలియదు. ప్రస్తుతానికి ఎలాంటి కామెంట్ చేయను' అంటూ సుస్మిత సమాధానం దాటవేశారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా నిర్మాతలిద్దరూ విలేకరులతో ముచ్చటించారు. బుధవారం జరిగే ప్రీరిలీజ్ ఈవెంట్‌తో పాటు, సినిమా ప్రమోషన్స్, ఇంటర్వ్యూలకు చిరంజీవి, వెంకటేశ్ ఇద్దరూ హాజరవుతారని వెల్లడించారు. చిరంజీవికి ఇటీవల సర్జరీ జరిగిందట నిజమేనా? అని అడగ్గా, సుస్మిత పైవిధంగా స్పందించారు. 'చిరంజీవి గారు పోస్ట్ ప్రొడక్షన్ పనిలో బిజీగా ఉన్నారు. ఓవర్సీస్ అభిమానులతో వీడియో కాల్స్ కూడా మాట్లాడుతున్నారు. ప్రీ-రిలీజ్ ఈవెంట్‌కు వస్తారు. గతంతో పోలిస్తే ఆయన ఫిట్‌నెస్ పెంచారు. అందుకే స్క్రీన్‌పై స్పెషల్ లుక్‌లో కనిపిస్తున్నారు. షూటింగ్ ఉంటే ఆ మూడ్‌లోనే ఉంటారు. ఆయనలో కొత్త ఉత్సాహాన్ని ఈ సినిమాలో చూస్తారు'అని అన్నారు. చిరంజీవి ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తారని, అవుట్‌డోర్ షూటింగ్ జరిగే సమయంలోనూ రెండు పూటల జిమ్ చేసేవారని మరో నిర్మాత సాహు గారపాటి అన్నారు. ఈ మూవీకి సీక్వెల్ చేసే ఆలోచనలేవీ లేవని స్పష్టం చేశారు.చిరంజీవికి ఇటీవల ఓ చిన్న సర్జరీ జరిగినట్లు వార్తలు వచ్చాయి. ఆయన కొంతకాలంగా మోకాలి సమస్యతో బాధపడుతున్నారని, 'మన శంకర వర ప్రసాద్ గారు' మూవీ బాధని కూడా ఓర్చుకొని షూటింగ్ పూర్తి చేసినట్టు రాసుకొచ్చారు. ఈ వార్తలతో చిరు అభిమానులు కాస్త ఆందోళనకు గురయయ్యారు. ఇప్పుడు ఆయన ప్రమోషన్స్‌లో పాల్గొంటారని నిర్మాతలు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ర్యాంకులే చదువుకలు కొలమానం కాదు

## పిల్లలపై ఒత్తిడి చేస్తే దుష్ప్రభావం

## విద్యార్థి ఆత్మహత్యనేపథ్యంలో పోలీసుల సూచన

**హైదరాబాద్,జనవరి6 నీలగిరివార్త**

ఇటీవల బడికి వెళ్లేందుకు సిద్ధం కావాలని తల్లిదండ్రులు చెప్పడంతో అందుకు ఇష్టంలేని బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో జరిగింది. అయితే తల్లిదండ్రులు పిల్లపై ఒత్తిడి పెంచరాదని సైబరాబాద్ పోలీసులు సూచించారు. ఇది తీవ్ర ప్రభావంచూపుతుందన్నారు. చదువుల ఒత్తిడితో ఇక జీవితంలో ఏమీ లేదననే రీతిలో విద్యార్థులు తమకు తాముగా మరణ శాసనం రాసుకుంటున్నారు. జీవితంలో పరీక్షలు అనేవి ఒక భాగం మాత్రమే అని.. పరీక్షలే జీవితం కాదు. కేవలం చదువే జీవితం కాదు. చదువు లేకున్నా విషయజ్ఞానాన్ని, హార్డ్ వర్క్, ప్యాషన్ ను నమ్మి ఎంతో మంది జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి.. చెప్పులు కుడుతూ వీధి దీపాల కింద చదివి అబ్రహాం లింకన్ అమెరికన్ ప్రెసిడెంట్ అయ్యారు. జీవితంలో పెద్దగా చదువు లేనప్పటికీ పట్టుదల, కృషి ఉంటే గొప్పవారు కావచ్చని శ్రీనివాస రామానుజన్, రజనీకాంత్, నవాజుద్దీన్ సిద్దికీ, మార్క్ ట్వెయిన్, స్టీవ్ జాబ్స్, షేక్ స్పియర్, మైఖేల్ ఫారడే, గ్రెగర్ మెండల్, విన్ స్టన్ చర్చిల్, అబ్రహాం లింకన్, ఆల్బర్ట్ ఐన్ స్టీన్ తదితరులు నిరూపించారు. ర్యాంకులు, మార్కులు, తోటి విద్యార్థులతో పోలికలు.. ఇవన్నీ కలగలిపి విద్యార్థులను తీవ్రమైన ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి. బతకడం కోసం, విజ్ఞానం కోసం నేర్చుకోవాల్సిన చదువులు.. యువతను మానసిక ఒత్తిడికి గురిచేసి వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తుండడం బాధాకరం. ర్యాంకుల కోసం నిత్యం పుస్తకాలతో కుస్తీ పడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. దేశమంతటా వెలుగుచూస్తున్న విద్యార్థుల బలవన్మరణాలు సామాజిక రుగ్మతగా పరిణమిస్తున్నాయి. చదువు మనిషిని సంస్కరించాలి.. చదువు జీవన వికాసానికి ఉపయోగపడాలి కానీ జీవన వినాశనానికి కాదు. ÷ఖవితంలోనైనా, ఆటలోనైనా గెలుపోటములు సహజం. ఓటమిని చూసి భయపదొడ్డు.. అధైర్యపడొద్దు, క్రుంగిపోవద్దు. ఆత్మన్యూనత భావానికి లోనూ కావద్దు. అపజయం నుంచి నేర్చుకొని బౌన్స్ బ్యాక్ కావాలి. వైఫల్యాలే రేపటి విజయానికి బంగారు బాటలు).చరిత్రలో గొప్పగొప్ప వాళ్లంతా ఓటమి రుచి చూసిన వారే. ఓటమి ఎన్నో గెలుపు పాఠాలను నేర్పుతుంది. తాము ఎక్కడ తప్పు చేస్తున్నామని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. మిక్కీమౌస్ క్యారెక్టర్ సృష్టికర్త వాల్ట్ డిస్నీ, అబ్రహాం లింకన్, బల్బు కనిపెట్టిన థామస్ ఆల్వా ఎడిసన్, టెలిఫోన్ కనిపెట్టిన అలెగ్జాండర్ గ్రాహంబెల్, విమానాన్ని కనిపెట్టిన రైట్ బ్రదర్స్ , పర్వాతారోహకుడు టెంజింగ్ నార్గే తదితరులందరూ ఓటమిని ఒప్పుకోలేదు.. మళ్లీ మళ్లీ ప్రయత్నించి తాము అనుకున్న లక్షాలను సాధించారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్లాలి. భవిష్యత్తు గురించి ప్రణాళికలు రచించుకోవాలి. మనం ఎంచుకున్న రంగంలో ఎదివరకే విజయం సాధించిన వారి సూచనలు తీసుకోవాలి.

# రాయలసీమ లిఫ్ట్‌ను ఆపింది ఎన్‌జిటి

## -299 టిఎంసిలకు సంతకం చేసింది కెసిఆర్

## -జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం

**హైదరాబాద్,జనవరి6 నీలగిరివార్త**

90 శాతం పూర్తయిన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును ఎవరూ ఆపలేదని, నేషనల్ గ్రీన్ ట్రైబ్యున్(ఎన్జీటీ) ఆపిందని జలశక్తి శాఖ మాజీ సలహాదారు వెదిరె శ్రీరాం అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో కృష్ణా-గోదావరి నదీ జలాల కేటాయింపులపై వెదిరే శ్రీరామ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.2014 నుంచి 2024 వరకు తెలంగాణ లిఫ్ట్ చేసిన నీటి కన్నా ఆంధ్రప్రదేశ్ ఎక్కువ నీటిని తరలించింది. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకి హైడ్రాలిక్ క్లియరెన్స్, ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ లేవు. ఈ ప్రాజెక్టు డీపీఆర్‌ను.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు, ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా కేంద్ర ప్రభుత్వం వెనక్కి పంపింది. సరైన వివరాలు ఇవ్వకపోవడంతో కేంద్రం తిప్పి పంపింది. ఇవ్వాల్సిన.. లీగల్, టెక్నికల్ డేటా ఇస్తే 45 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతి వస్తుంది. మిగతా 45 టీఎంసీల కోసం ట్రైబ్యునల్‌లో గట్టిగా వాదిస్తే అనుమతులు వస్తాయి.



## నేనిప్పుడే పెళ్లి చేసుకోవడం లేదురూమర్స్‌కు చెక్ పెట్టిన మీనాక్షి చౌదరి

'అనగనగా ఒక రాజు'తో ఈ సంక్రాంతికి అలరించడానికి సిద్ధమయ్యారు నటి మీనాక్షి చౌదరి . నవీన్ పొలిశెట్టితో కలిసి ఆమె నటించిన ఈ చిత్రం జనవరి 14న విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మీనాక్షి తన పెళ్లంటూ వస్తోన్న రూమర్స్‌పై స్పందించారు. 'లక్కీ భాస్కర్' తర్వాత తల్లి పాత్రలు చేయడానికి మీకు ఆసక్తి లేదని చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి.. నిజమేనా?' అనే ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. అసలు రూమర్స్ ఎలా సృష్టిస్తారో నాకు అర్థం కావట్లేదు. నేను అలాంటి కామెంట్స్ ఎక్కడా చేయలేదు. కథ, పాత్రకు ప్రాధాన్యమిస్తాను. కథ బాగుంటే ఎలాంటి పాత్రలోనైనా చేస్తాను. నేను పెళ్లి చేసుకోనున్నట్లు కూడా ఇటీవల ఎన్నో వార్తలు వచ్చాయి. అలాంటి రూమర్స్ విని నేను అలసిపోయాను. వాటిలో నిజం లేదు. నేను ఇప్పుడే పెళ్లి చేసుకోవడం లేదు' అని మీనాక్షి స్పష్టతనిచ్చారు. టాలీవుడ్ యంగ్ హీరోతో మీనాక్షి ప్రేమలో ఉన్నట్లు ఇటీవల జోరుగా ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. కొన్ని రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె టీమ్ ఈ రూమర్స్‌ను ఖండించినప్పటికీ ఇవి ఆగలేదు. ఇప్పుడు ఏకంగా మీనాక్షినే దీనిపై స్పష్టతనిచ్చి చెక్ పెట్టారు.




## ఉర్రూతలూగించేలా ప్రభాస్ నాచే.నాచే సాంగ్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం ది రాజా సాబ్‌పై ప్రేక్షకుల్లో అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దర్శకుడు మారుతి హారర్ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండటంతో ప్రచార కార్యక్రమాలు వేగం పెంచాయి. ఇప్పటికే విడుదలైన 'రెబల్ సాబ్', 'సహనా సహనా' పాటలు, 'రాజే యువరాజే' మ్యూజిక్ బిట్ సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన మరో స్పెషల్ సాంగ్ చర్చనీయాంశంగా మారింది.సోమవారం ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో 'నాచే నాచే' ఫుల్ వీడియో సాంగ్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాట 1982లో మిథున్ చక్రవర్తి నటించిన డిస్కో డ్యాన్సర్ సినిమాలోని సూపర్ హిట్ నంబర్ కోయి యహాన్ నాచే'కు ఆధునిక రీమిక్స్‌గా రూపొందింది. అప్పట్లో బప్పీ లహరి అందించిన ఒరిజినల్ ట్యూన్ దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత అదే పాటను నేటి ట్రెండ్‌కు తగ్గట్టుగా కొత్త రూపంలో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. తమన్ ఈ పాటకు ఎనర్జిటిక్ బీట్ ఇచ్చారు. నకాష్ అజీజ్, బృందా కలిసి ఈ పాటను ఆలపించారు. 'నాచే నాచే' పాటలో ప్రభాస్ తన స్టైలిష్ స్వాగ్‌తో పాటు డ్యాన్స్‌లోనూ కొత్త కోణాన్ని చూపించారు. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ ముగ్గురూ గ్లామర్‌తో పాటు స్టెప్పుల విషయంలోనూ పోటీపడుతూ కనిపించారు. ప్రభాస్‌కు జోడీగా ముగ్గురు హీరోయిన్లు కనిపించడం ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా మారింది. గ్రీస్‌లోని అందమైన లొకేషన్లలో భారీ స్థాయిలో షూట్ చేయడంతో పాట విజువల్స్ గ్రాండ్‌గా కనిపిస్తున్నాయి. కొత్త తరహా కాస్ట్యూమ్స్, స్టైలింగ్ కూడా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఈ పాటను హిందీ, తమిళ్ భాషల్లో విడుదల చేయగా, తెలుగు వెర్షన్‌ను ప్రత్యేకంగా రిలీజ్ చేయడం లేదని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు ప్రేక్షకులు కూడా థియేటర్లలో హిందీ వెర్షన్‌లోనే ఈ పాటను చూడనున్నారు.




## ది రాజాసాబ్ సినిమా రన్‌టైమ్ 3గంటలైనే

### సినిమా టిక్కెట్ల ధరల పెంపునకు దరఖాస్తు

మూడు గంటల రన్‌టైమ్. ప్రస్తుతం పాన్ ఇండియా కథలన్నీ కాస్త అటూ ఇటూగా ఇదే నిడివితో వస్తున్నాయి. ఈ విషయంలో అగ్ర కథానాయకుడు ప్రభాస్ ఓ అడుగు ముందున్నారు. 'బాహుబలి' తర్వాత ఆయన చేసిన సినిమాలన్నీ ఇలాగే అలరించాయి. ఇప్పుడు మారుతి దర్శకత్వంలో ఆయన నటించిన హారర్ ఫాంటసీ థ్రిల్లర్ 'ది రాజాసాబ్' కూడా అదే బాటలో పయనిస్తోంది. సంక్రాంతి కానుకగా జనవరి 9నఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ మూవీ రన్‌టైమ్ బయటకు వచ్చింది. 3 గంటలా 9 నిమిషాలతో ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలో 'ది రాజాసాబ్' అలరించనుంది. సినిమాలో తల నరికే సన్నివేశానికి మాత్రం సెన్సార్ కట్ చెప్పింది. జనవరి 9న ఈ చిత్రం విడుదల కానుండగా, ఒకరోజు ముందుగానే అంటే జనవరి 8న రాత్రి స్పెషల్ ప్రీమియర్‌లను ఏర్పాటు చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే ఇందుకు సంబంధించిన అనుమతుల కోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు దరఖాస్తు చేసుకుంది. తెలంగాణలో ఉదయం 4గంటల షోకు కూడా అనుమతి ఇవ్వాలని కోరింది. స్పెషల్ ప్రీమియర్ టికెట్ ధరను సింగిల్ స్క్రీన్‌లో రూ.800, మల్టీప్లెక్స్‌లలో రూ.1000 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది. జనవరి 9న నుంచి 11 వరకూ సింగిల్ స్క్రీన్‌లో రూ.105 12 నుంచి 18వ తేదీ వరకూ రూ.62 మల్టీప్లెక్స్‌లో వరుస తేదీల్లో రూ.132, రూ.89 పెంచుకునేలా అనుమతి ఇవ్వాలని కోరింది.




## ప్యారిస్ లే గ్రాండ్ థియేటర్‌లో వారణాసి టీజర్ ప్రదర్శన

రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి' కోసం ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం తాజాగా సరికొత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. జనవరి 5న ఈ సినిమా టైటిల్ టీజర్‌ను పారిస్‌లోని లే గ్రాండ్ రెక్స్ థియేటర్‌లో ప్రదర్శించారు. ఇంటర్నేషనల్ ఆడియన్స్ నుంచి ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. ఈ విషయం తెలుపుతూ లే గ్రాండ్ రెక్స్ తన అధికారిక సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. దీంతో అక్కడ ప్రదర్శించిన తొలి భారతీయ సినిమా గ్లింప్స్‌గా 'వారణాసి' రికార్డు నెలకొల్పింది. ఇది ఇండియన్ సినిమాకు గొప్ప గుర్తింపు అని అభిమానులు భావిస్తున్నారు. గతంలో రజనీకాంత్ 'కబాలి', ప్రభాస్ 'బాహుబలి 2', 'సాహో' చిత్రాలను ఈ థియేటర్‌లో ప్రదర్శించారు. అయితే విడుదలకు ముందే భారీ స్థాయిలో గ్లింప్స్ లాంఛ్ ఈవెంట్ జరగడం ఇదే తొలిసారి కావడం విశేషం. యాక్షన్ అడ్వెంచర్ మూవీగా 'వారణాసి' సిద్ధమవుతోంది. ఇందులో మహేశ్‌బాబు 'రుద్ర' పాత్రలో నటిస్తోన్న విషయం తెలిసిందే. ఈ పవర్‌ఫుల్ పాత్ర కోసం ఆయన ప్రాచీన భారత యుద్ధ కళ కలరిపయట్టు నేర్చుకున్నారు. ఇందులో కొన్ని సన్నివేశాల్లో ఆయన రాముడిగానూ కనిపించనున్నారు. మందాకిని పాత్రలో ప్రియాంక చోప్రా, కుంభ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తున్నారు. ఐమ్యాక్స్ వెర్షన్‌లోనూ రూపొందుతున్న ఈ సినిమా 2027 వేసవిలో విడుదల కానుంది. ఈ చిత్రాన్ని 120 దేశాల్లో రిలీజ్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రం 2027 ఏప్రిల్ 9న విడుదల కానున్నట్లు రెండు రోజులుగా ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక సమాచారం కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## రొమాంటిక్ కామెడీ జానర్‌లో నటించాలని ఉంది

### నటి దీపికా పడుకొనె వెల్లడి

తనకు రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలనుందని నటి దీపికా పదుకొణె చెప్పారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా కొంతమంది అభిమానులతో ముచ్చటించారు. రొమాంటిక్ కామెడీ చిత్రాల్లో నటించాలని ఉందని, కచ్చితంగా చేస్తాను. నాకు చాలా ఇష్టమైన జానర్‌లలో అదీ ఒకటి. ప్రేక్షకులు కూడా అలాంటి సినిమాలను ఇష్టపడతారు. నేను, నా టీమ్ కొన్నిరోజులుగా ఇలాంటి కథల కోసం వెతుకుతున్నాం. కానీ, ప్రస్తుతం ఈ రకమైన చిత్రాలకు మద్దతు ఇచ్చే నిర్మాతలు చాలా తక్కువ మంది ఉన్నారు. ఇవి రాసే రైటర్స్ కూడా తగ్గిపోయారని దీపిక అన్నారు. ఒకవేళ ఆ సినిమా చేస్తే.. అందులో హీరోగా ధురంధర్ (రణ్‌వీర్‌సింగ్) అయితే ఓకే అని సరదాగా బదులిచ్చారు.'ఓటీటీ వేదికగా అలాంటి చిత్రాల్లో నేను నటిస్తే మీరు బాధపడరు కదా?' అని దీపికా అభిమానులను అడిగారు. దీంతో త్వరలోనే ఈ స్టార్ హీరోయిన్ ఓటీటీ ఎంట్రీ ఇవ్వనున్నారా..? అంటూ వార్తలు మొదలయ్యాయి. చివరిగా దీపిక 'కల్కి 2898ఏడీ'లో సుమతిగా కనిపించి ఆకట్టుకున్నారు. ప్రస్తుతం షారుక్ సరసన 'కింగ్'లో నటిస్తున్నారు. అలాగే అల్లు అర్జున్ హీరోగా అట్లీ తెరకెక్కిస్తున్న ప్రాజెక్ట్‌లోనూ లీడ్ రోల్‌లో సందడి చేయనున్నారు.

